జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహ గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 285 విశాఖపట్నం | గురువారం 30 జూన్ 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఘనంగా 23వ వార్షికోత్సవం జరుపుకున్న కెకెఎం సొసైటీ, స్నేహ క్లబ్






## కటికల రామకోటి 20 వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్న పలువురు ప్రముఖులు....

## ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణ గా పెంచితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వారవుతారు: స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్

### జనసంద్రమైన సభా ప్రాంగణం..

గుంటూరు (ప్రజాపాలన ప్రతినిధి ): ప్రతీ తల్లిదండ్రులు వారు కష్టపడినా పిల్లలను క్రమశిక్షణ తో చదివిస్తే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారవుతారని అన్నారు స్నేహ సంస్థ ల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు.పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలోని మొవ్వ గార్డెన్ లో జరిగిన కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ,స్నేహ క్లబ్ ల 23 వ వార్షికోత్సవం, కీ.శే. శ్రీ కటికల రామకోటి గారి 20 వ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు అందరూ చింతలపూడి, ఆర్.కె. కాంపౌండు లోని కీ.శే. రామకోటి గారివిగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించిన తదుపరి,చింతలపూడి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతోవందన సమర్పణ చేశారు.భారీ పాదయాత్ర గా బయలుదేరి చింతలపూడి నుండి మొవ్వా గార్డెన్స్ వరకు (డి.జె.సౌండ్ సిస్టమ్స్) బైక్ ర్యాలీతో మొవ్వా గార్డెన్స్ నుండి పొన్నూరు అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలువేసిన అనంతరం పొన్నూరు నుండి మొవ్వా గార్డెను వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.తదనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి తనకు, తన సోదరునికి అన్నీ ఆయనే అయి క్రమశిక్షణ తో పెంచారని, నేడు తాము ఇంత గొప్ప స్థితిలో ఉన్నామంటే అది ఆయన పెట్టిన భిక్షే అన్నారు. తమ సోదరులిద్దరం క్రమశిక్షణ తో చదివాం కాబట్టే ఇంతమంది తల్లులకు సేవచేసుకునే భాగ్యం కలిగిందన్నారు.గత 23 సంవత్సరాలనుండి తన కుటుంబ సభ్యులు వెన్నంటి తోడుండడం వల్లే ఇన్ని సేవాకార్యక్రమాలు చేయగలిగానన్నారు.తన తల్లిని తాను చూడలేదని ఇంతమంది తల్లులలో తన తల్లిని చూసుకుంటున్నానని అన్నారు.తన జీవితానికి దశ దిశా చూపించిన తన తండ్రిని గౌరవించుకుందామనుకునే సమయానికి ఆయన వెళ్లిపోవడం తన జీవితాంతం మరువలేనన్నారు.తన జీవితం, ప్రస్తుత స్థితి తన తండ్రి పెట్టిన భిక్షే అన్నారు.తను జీవించి ఉన్నంత కాలం ఆయనను స్మరించుకుంటానన్నారు. తనకంటే ఉన్నత స్థానం లో మీ ప్రతీ ఒక్కరి బిడ్డలను చూడడం తన అభిలాష అని అన్నారు.కులాలకు, మతాలకు అతీతం (మిగతా 2లో..)

# రూ.800 కోట్ల మళ్లింపు ..

## ఉద్యోగుల అనుమతి లేకుండా జిపిఎఫ్ విత్‌డ్రా




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగుల జిపిఎఫ్ ఖాతాల్లోని సొమ్ము వారికి తెలియకుండానే రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించింది. 1.7.2018 తరువాత బకాయి ఉన్న పెండింగ్ డిఏల్లో ఒక డిఏ బకాయిని రాష్ట్ర ప్రభుత్వం ఐదు విడతలుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేసింది. తాజాగా ఆ మొత్తాన్ని ఒకేసారి ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. జిపిఎఫ్ స్లిప్పులను కొందరు మంగళవారం డౌన్‌లోడ్ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో కలకం రేగింది. పలు సంఘాలు ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించాయి. రాష్ట్రంలో ఉన్న 4.20 లక్షల మంది ఉద్యోగులు ప్రభుత్వ చర్య ద్వారా బాధితులగా మారారని, ఇలా అనుమతి లేకుండా విత్ డ్రా చేసిన మొత్తం రూ.800 కోట్ల పైనే ఉంటుందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఖాతాల్లో సొమ్ము మాయం కావడంపై పోలీసు కేసులు పెట్టడానికీ సంఘాలు సిద్ధమౌతున్నాయి. గతేడాది మార్చిలోనూ ఇలాగే ఒక విడత సొమ్మును ప్రభుత్వం మళ్ళించిన సంగతి తెలిసిందే. తాజాగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉద్యోగులకు తెలియ కుండానే వారి ఖాతాల నుండి ప్రభుత్వం సొమ్మును వెనక్కి తీసుకుంది. ఇపిఎఫ్‌పై లోను ఇవ్వాలని ఉద్యోగులు ఎప్పటి నుండో దరఖాస్తులు చేసుకుం టున్నా ప్రభుత్వం స్పందించడం లేదు.. కర్నూలు జిల్లాకు చెందిన ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు మార్చి నెలలో రూ.59,038 విత్‌డ్రా చేసినట్లు తాజాగా రశీదు వచ్చింది. పిహెచ్‌సిలో పనిచేసేమెడికల్ అఫీసర్‌కు రూ.88,726, మరో అధికారికి ఫిబ్రవరిలో రూ.1,34,000, మార్చిలో రూ.64,907 వారికి తెలియకుండానే విత్ డ్రా అయ్యింది. సిఎఫ్ఎంఎస్ వ్యవస్థ వచ్చిన తరువాత (మిగతా 2లో..)

## జిపిఎఫ్ డబ్బులు మాయం చేయడమంటే ఉద్యోగులను మోసగించడమే : నాదెండ్ల మనోహార్




అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ నగదును వారికి తెలియకుండా ప్రభుత్వమే మాయం చేయడమంటే ఉద్యోగులను మోసం చేయడమేనని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.800 కోట్లు ఎలా మళ్లించారనే విషయంపై సిఎం వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిపిఎఫ్ డబ్బుల కోసం దరఖాస్తు చేస్తే నెలల తరబడి అనుమతి ఇవ్వకుండా పెండింగులో ఉంచుతున్న వైసిపి ప్రభుత్వం, ఆ ఉద్యోగుల సొమ్మును వారికి తెలియకుండా తీసుకోవడాన్ని మనోహర్ తప్పుపట్టారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రావాల్సిన బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా నిలుపుదల చేస్తోందని ఆరోపించారు.

## బలపరీక్షపై సుప్రీం అనుమతి



ముంబై,ప్రజాపాలన ప్రతినిధి:బలపరీక్షపై గవర్నర్ ఆదేశాలను సవాల్ చేస్తూ శివసేన చీఫ్ విప్ సునీల్ ప్రభు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు ముగిశాయి. బల పరీక్షకు సుప్రీం కోర్టు అనుమతించింది. గవర్నర్ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు బలపరిచింది. రేపు ఉదయం 11 గంటలకు మహారాష్ట్ర అసెంబ్లీలో బలపరీక్షను ఉద్ధవ్ ఠాక్రే సర్కార్ ఎదుర్కోనుంది. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం దృష్ట్యా ముంబైలో హై అలర్ట్ ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ పరిసరాల్లో భారీగా భద్రతను పెంచారు. బల నిరూపణ చేసుకోవాలంటూ గవర్నర్ రాసిన లేఖ బీజేపీకి అనుకూలంగా ఉందని శివసే) ఆరోపించింది. అయితే.. మహారాష్ట్ర సర్కార్ మైనార్టీలో పడిందని తెలిసినా స్పీకర్ అనర్హత నోటీసులు ఎలా ఇస్తారని సుప్రీంకోర్టు శివసేన తరపు న్యాయవాదిని ప్రశ్నించింది.స్వతంత్ర ఎమ్మెల్యేల లేఖ దృష్ట్యా బలపరీక్షకు గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని షిండే తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. గవర్నర్ రాజ్యాంగ బాధ్యతలు నిర్వహించకూడదా అని షిండే తరపు న్యాయవాది ఎన్‌కే కౌల్ ప్రశ్నించారు. ఇదిలా ఉండగా మహారాష్ట్ర సంక్షోభానికి సంబంధించి తాజా రాజకీయ పరిణామాలను గమనిస్తే ఇప్పటిదాకా నడిచిన ఈ హైడ్రామా క్లైమాక్స్ దశకు చేరుకున్నట్టే అనిపిస్తోంది.

## మంత్రి రోజాను పదవి నుంచి తొలగించిన జగన్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కే రోజాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఊహించని షాక్ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఇప్పటివరకు ఆమే కొనసాగుతున్నారు. ఇప్పుడు ఆ పదవి నుంచి రోజాను తప్పించారు. ఎమ్మెల్సీ పోతుల సునీతకు ఆ బాధ్యతను అప్పగించారు. జులై 8, 9 తేదీల్లో పార్టీ ప్లీనరీ జరగబోతున్న సందర్భంగా వైసీపీలో సంస్థాగతంగా మార్పులు, చేర్పులు చేపట్టారు. పార్టీ అనుబంధ సంఘాల కొత్త అధ్యక్షులను నూతన ఇన్‌ఛార్జి విజయసాయిరెడ్డి ప్రకటించారు. రోజాను మంత్రివర్గంలోకి తీసుకోవడంతో పార్టీ పరంగా పదవి ఖాళీగా ఉంది. రెండింటినీ సమన్వయం చేయడం కుదరడంలేదు. దీంతో వేరేవారికి బాధ్యతలు అప్పగించాలనే ఉద్దేశంతో పోతుల సునీతకు అప్పగించినట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం రోజా మంత్రిగా, పార్టీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. రాబోయే ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకొని వ్యవస్థాగతంగా సమూలమైన మార్పులు చేయాలని, వీరంతా రాబోయే ఎన్నికల్లో పార్టీకి తరుపుముక్కలుగా ఉపయోగపడాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశమని సాయిరెడ్డి వెల్లడించారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# ఘనంగా 23వ వార్షికోత్సవం జరుపుకున్న కెకెఎం సొసైటీ, స్నేహ క్లబ్...

(మొదటి పేజీ తరువాయి)

విద్య అని అందరి పిల్లలు భవిష్యత్తులో గొప్పగా చదువుకోవాలన్నారు. అప్పుడే ఈ దేశాన్ని పాలించే శక్తి సంపాదించగలుగుతారన్నారు. పదవులు ముఖ్యం కాదని నిబద్ధత తో, పారదర్శకంగా పాలించగలిగే శక్తి ని, తెలివితేటలను తల్లిదండ్రులు పిల్లలకు అలవర్చాలన్నారు. తన లాంటి వారికి తల్లిదండ్రులు జన్మనిస్తే ఈ భూమి పై బతకగల శక్తి నిచ్చింది పూలె, అంబేద్కర్ లే అన్నారు. సహాయం చేసిన వారిని మర్చిపోతే ఎందుకు పనికిరామన్నారు. త్యాగం చేస్తేనే, కష్టపడితేనే ఫలితం వస్తుందని ఆనాడే అంబేద్కర్ లాంటి మహనీయులు చేసి చూపించారన్నారు. పిల్లలు భవిష్యత్తును నిర్దేశించు కొని అది సాధించేంతవరకు కష్టపడాలన్నారు. ఏదీ ఆశించకుండా తిరిగి ఇచ్చే గుణం అందరూ అలవర్చుకోవాలన్నారు అప్పుడే వారి


















కుటుంబాలు బావుంటాయన్నారు. దాతృత్వాన్ని మించిన గొప్పతనం లేదని అది ఒక్క రూపాయి అయినా తిరిగి సమాజానికి ఇవ్వాలని అప్పుడే దేశం బాగుపడుతుందన్నారు. అలా చేసే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, పూలే మహనీయులయ్యారన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు కటికల కుటుంభీ కుల సేవలను కొనియాడారు. హైదరాబాద్ లో స్థిరపడినా స్వస్థలాన్ని మరువకుండా విశేష సేవాలందిస్తున్నారన్నారు. పుస్తకం లేకుండా చదువు ఆగకూడదు అని శివ భాగ్యారావు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఆయన కోరుకుంటున్న బహుజన రాజ్యాధికార స్థాపనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం జరగడానికి ముఖ్య కారకులైన కాగితపు వరప్రసాద్, మేళం కృపానదం, గురజాల శ్రీనివాస్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురిని

సన్మానించారు, వారిలో ఉత్తమ ఉపాధ్యాయులకు, విశ్రాంత ఉపాధ్యాయులకు అవార్డులు, ప్రతిభా పురస్కారములు (2021-22, 10వ తరగతి టాపర్స్) పొందినవారు, ఉత్తమ తల్లిదండ్రుల పురస్కారము, కష్టపడి పొలములు సంపాదించిన రైతులకు పురస్కారం. మద్యపానము నుండి విముక్తి పొందినవారు. బెస్ట్ సెంట్రల్ లీడర్స్కు పురస్కారం. మన సంస్థద్వారా ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిఎక్కువ వ్యాపారాభివృద్ధికి తోడ్పడినవారు. నిస్వార్ధముగా రాజకీయం సేవ చేసినవారు. స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా ప్రజలకు సేవచేసినవారు ఉన్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, బట్టల పంపిణీ (స్థానికులకు) చేశారు. ఈ కార్యక్రమానికి కటికల వెంకటరావు IDAA, కంట్రోలర్ డిఫెన్స్ అక్కౌంట్స్ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిదులుగా ఏ.పి. స్టేట్ పార్స్ కో-ఆర్డినేటర్ లు నమ్మి అప్పారావు యాదవ్, కటికల రవికుమార్, స్నేహ క్లబ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్తాళ్ళూరి రజినీకాంత్, గౌరవ అతిదులుగా పార్స్ ఏ.పి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి సి హేయ్. రత్నశ్రీ, పార్స్ ఏ.పి యన్.జి.ఓ స్టేట్ సెక్రెటరీ పిల్లి రాజు, ఆత్మీయ అతిధులు గా

గవర్నర్, స్నేహక్లబ్, బాపట్ల, కంటెంట్ ఓనర్, అంబేద్కర్ టీవి డా. కాగితపు వర ప్రసాదరావు, స్నేహ క్లబ్, పొన్నూరు అధ్యక్షులు పి సుధాకర్ గారు, స్నేహ క్లబ్, బాపట్ల అధ్యక్షులు కాగిత సుందరదాస్, యేపూరి భూపతిరావు గారు అధ్యక్షులు, స్నేహ క్లబ్, కర్లపాలెం, కంటెంట్ ఓనర్, అంబేద్కర్ విశిష్ట అతిథులు గా శ్రీమతి అమిరిశెట్టి రమాదేవి కంటెంట్ ఓనర్, పొన్నూరు, అంబేద్కర్ టీవి. శ్రీమతి యం. పద్మా శర్మ SDE, BSNL, VRS, కంటెంట్ ఓనర్, అంబేద్కర్ టీవి. గురజాల శ్రీనివాసరావు కంటెంట్ ఓనర్, బాపట్ల, అంబేద్కర్ టివి. అమిరిశెట్టి శ్రీధర్ కంటెంట్ ఓనర్, తెనాలి, అంబేద్కర్ టివి. నూకతోటి బాబూరావు బాపట్ల, పార్లమెంట్ కో-ఆర్డినేటర్, PARSమేళం కృపానదం గారు ప్రదానోపాద్యాయుడు, రిటైర్డ్, పొన్నూరు తదితరులు పాల్గొనగా కటికల రాంబాబు డి.ఇ. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కెకెయం, సొసైటీ, కటకలజిగుమ్మడి మనోరంజన్ మరియు కుటుంబ సభ్యులు సభికులందరికి ఆహ్వానం పలికారు.









# రూ.800 కోట్ల మళ్లింపు ..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరి ఆర్థిక లావాదేవీలను ప్రభుత్వం నియంత్రిస్తోంది.

**అధికారులపై చర్యల తీసుకోవాలి : యుటిఎఫ్**

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఖాతాల్లో నిల్వ ఉన్న సొమ్మును వారి ప్రమేయం లేకుండా డ్రా చేయడం ఆందోళనకరమని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు తెలిపారు. గత ఏడాది కాలంగా ఆర్థిక సమస్యలు కారణంగా చూపి లోన్లు కూడా మంజూరు చేయని ప్రభుత్వం ఇప్పుడు డ్రా చేసినట్లు వార్తలు వస్తున్నాయని, అదే నిజమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. డ్రా చేసిన సొమ్మును వారి ఖాతాల్లో తిరిగి జమచేయాలని కోరారు.

**చట్ట విరుద్ధం : సూర్యనారాయణ**

ప్రభుత్వ ఉద్యోగుల అనుమతి లేకుండా జిపిఎఫ్ ఖాతాల నుంచి ఉపసంహరణ చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ తప్పుపట్టారు. ఇందుకు సంబంధించి ఆర్ధికశాఖ, సిఎఫ్ఎంఎస్ అధికారులపై సిబిసిఐడి చేత విచారణ చేయించాలని ఆయన డిమాండ్ శారు.

**అన్యాయం : బొప్పరాజు**

ఉద్యోగుల సొమ్ము డ్రా చేసుకోవడం అన్యాయమని ఎపి జెఎసి అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. దీనిపై గతంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలోనూ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, పరిశీలిస్తామని చెప్పి మరలా అదే పని చేయడం అన్యాయమని తెలిపారు.

**బాధాకరం : ఎస్‌టియు**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల భవిష్యనిధి ఖాతాల నుంచి రూ. 800 కోట్ల రూపా యలు డ్రా చేసుకుని దారి మళ్లించడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, హెచ్ తిమ్మన్న విమర్శించారు. తక్షణమే రూ. 800 కోట్లు ఉద్యోగస్తుల ఖాతాల్లో జమ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ప్రభుత్వ చర్యను బిటిఏ నాయకులు శరత్‌చంద్ర, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్, తెలుగునాడు ఉపాధ్యాయసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వరు, ఎపి ఎన్‌జిఓ నాయకులు బండి శ్రీనివాస్, శివారెడ్డి తదితరులు ఖండించారు.

# వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ పోతుల సునీత

### మాజీ ఎం పి టి సీ గోలి ఆనందరావు, కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి దంపతుల ఆధ్వర్యంలో భారీ సంబరాలు

చీరాల, జూన్ 29, ప్రజాపాలన : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ పోతుల సునీత నియమితుల య్యారు. మంగళవారం వైసిపి అనుబంధ సంఘాల సార ధులను ప్రకటించగా, ఆ జాబితాలో సునీత స్థానం పొందారు. 2014 లో చీరాల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థినిగా, సునీత పోటీ చేసి, ఓడిపోయారు. పార్టీ కి విధేయురాలుగా ఉంటుందని, చంద్రబాబు 2017లో టీడీపీ ఎమ్మెల్సీ గా సునీత ను ఎంపిక చేశారు. తదుపరి తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా కూడా పని చేశారు. తదనంతరం రాజకీయ పరిస్థి తుల నేపథ్యంలో, టీడీపీ ఎమ్మెల్సీ పదవి కి రాజీనామా చేసి వైసిపి లో చేరారు. పదవీత్యాగం చేసి పార్టీ లో చేరిన పోతుల సునీత కు, ముఖ్య మంత్రి జగన్ అంతే గౌరవం ఇచ్చి, వైసిపి ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవించారు. వైసిపిలో చేరి ఎమ్మెల్సీగా ఉంటున్న సునీత కు, ఇప్పుడు ఏకంగా ఆ పార్టీ మహిళా విభాగానికి సారధి ని చేసి, మరింత విలువ ఇచ్చారు.



**అంబరాన్ని అంటిన సంబరాలు**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గా, ఎమ్మెల్సీ పోతుల సునీత నియమింపబడటంతో, సంబరాలు అంబరాన్ని అంటాయి. మాజీ ఎం పి టి సీ గోలి ఆనందరావు, పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ గోలి కుమారి దంపతుల ఆధ్వర్యంలో, భారీ సంబరాలు నిర్వహించారు. భారి బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచి పెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందనడానికి, సునీత అక్క కు, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలి పదవి నివ్వడం నిదర్శనమని, ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి గోలి ఆనందరావు అన్నారు.

# మెరుగైన విద్య అందించి, విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించటమే లక్ష్యం: ఏ పి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరళ

చీరాల, జూన్ 29, ప్రజాపాలన : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు, వారిలో క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యం గా కృషి చేస్తున్నామని, చీరాల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరళ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, ఎ.పి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె. సరళ, పాఠశాల పీఎంసీ కమిటీతో సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశంలో 2022-23 విద్యాసంవత్స రంలో పాఠశాలలో, విలువలతో కూడిన విద్య, విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించే విషయాలపై చర్చించారు. భవిష్యత్ కార్యాచరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరళ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, పది, ఇంటర్మీడియెట్ బోర్డ్ పరీక్షల్లోను, అలాగే ఎన్ ఎం ఎం ఎస్ పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తామని ప్రకటించారు. గత సంవత్సర పదవ తరగతి పరీక్ష ల్లో, పాఠశాల సాధించిన ఫలితాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, అలాంటి ఫలితాలనే, ఈ సంవత్సరంలో కూడా సాధిస్తారన్న ఆశాభావాన్ని, కమిటీ చైర్మన్ డి. మధుబాబు వ్యక్తం చేశారు. పాఠశాలకు ఈ వేసవిలో, బదిలీపై వచ్చిన టీచర్లను, ప్రిన్సిపాల్ పీఎంసీ కమిటీ సభ్యులకు పరిచయం చేయగా, ఈ సంవత్సరం మే నెలలో ఎ.పి. మోడల్ స్కూల్, మార్కాపురం నుండి చీరాలకు ప్రిన్సిపాల్ గా, బదిలీపై వచ్చిన సరళ కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ జె. సరళ తో పాటు, పీఎంసీ కమిటీ చైర్మన్ డి. మధుబాబు, వైస్ చైర్మన్ పద్మావతి, పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు పీఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోటరీ సేవలు ఇలానే కొనసాగించాలి: మున్సిపల్ డి.ఈ. పి.ఏసయ్య



చీరాల, జూన్ 29, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలవారు స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇలానే సేవా కార్యక్రమాలు కొనసాగించాలని, మున్సిపల్ డి. ఇ. పి. ఏసయ్య అన్నారు. చీరాల రోటరీ క్లబ్ లో ఉచిత బ్యూటీషియన్ కోర్స్, టైలరింగ్‌లో శిక్షణ పొందిన వారికి, యోగా నేర్చుకున్న వారికి, తైక్వాండో నేర్చుకున్న చిన్నారులకు సర్టిఫికెట్స్, ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ డి.ఇ. పి.ఏసయ్య చేతుల మీదుగా ఇచ్చారు. ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్‌లో, 10వ తరగతిలో అత్యధికమార్కులు(564) వచ్చిన బాలాజీ అనే విద్యార్థికి, రూ11,116/-లు, ఈపూరుపాలెం జెడ్పి గరల్స్ హైస్కూల్‌లోని చేనేత వర్గానికి చెందిన ఫణిదపు జయశ్రీ అనే విద్యార్థినికి కూడా(590 మార్కులు, జిల్లా ఫస్ట్) రూ. 11,116/-లు నగదు బహుమతి యిచ్చి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ డి.ఇ. యేసయ్య మాట్లాడుతూ, రోటరీ వారు మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, భవిష్యత్‌లో కూడా ఇలానే సేవా కార్యక్రమాలు కొన సాగించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రోటరీ కార్యక్రమాలకు విరాళాలు యిచ్చి, సేవాకార్యక్రమాల నిర్వహణకు, సహకరించిన దాత లను మర్యాద పూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో చీమకుర్తి బాలకృష్ణ, సూరగాని లక్ష్మీ, డాక్టర్. పి. వి. ప్రసాద్, వలివేటి మురళీకృష్ణ, జి. వై. ప్రసాద్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ పి ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌పై అక్రమ కేసులను ఎత్తివేయాలి

## పల్నాడు జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ..



నరసరావుపేట. జూన్ 29. (ప్రజాపాలన ప్రతినిధి) : కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం దుగ్గలి మండలం లో ఎమ్మార్పీఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ పత్తికొండ సిఐ, దుగ్గిలి మండల ఎస్సై కావాలని కక్షపూర్వకంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ పై కేసులు వనయించారని అన్నారు. పల్నాడు ఎస్పి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు ఎస్పి తో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు . ఈ సందర్భంగా మాదిగ మాట్లాడుతూ తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా దళితులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామ సర్వే నెంబర్ 33/1 లో 2. 17 సెంట్లు, 30/2లో 2.66 సెంట్లు లను ఆదోని రామాంజనేయులు, మస్తానమ్మ వారు పూర్వీకుల వలన సంక్రమించిందని తెలిపారు. గ్రామ సర్పంచి రామచంద్రయ్య, సుధాకర్ రెడ్డి, లింగన్న ప్రోత్సహంతో పొలాన్ని కబ్జా చేసుకుని మాజీలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ విషయంపై రమేష్ మాదిగ స్టేషన్లకు వెళ్లి కేసు విషయమై మాట్లాడుతుంటే మా నాయకుడి పై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. రమేష్ మాదిగ పైగా ఉన్న అక్రమ కేసులు ఎత్తివేసి, బాధితులకు న్యాయం చేయాలని మీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చట్టం ప్రకారం విచారించి సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలతో ఆందోళన చేపడతామని, చేలో కర్నూలు పిలుపునివ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు వోదుగుల ప్రేమ్ కుమార్ మాదిగ, టౌన్ అధ్యక్షులు నందిగం ప్రసంగ మాదిగ, నరసరావుపేట మండలం నాయకులు నరేంద్ర, రొంపిచర్ల మండలం నాయకులు కోటి తదితరులు పాల్గొన్నారు.

## డి ఆర్ డి ఎ సెర్ఫ్ విధించిన 30 గ్రూపుల నిబంధనలను ఎస్సీ కాలనీలో మినహాయించాలి



చిలకలూరిపేట: 28-జూన్(ప్రజా పాలన ప్రతినిధి ) గుంటూరు లో నిన్న జరిగిన స్పందన కార్యక్రమానికి కి తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు ముప్పై గ్రూపులో నిబంధనలను మార్చాలని ఈ విషయాన్ని దళిత బహుజన ఫ్రంట్ వారి దృష్టికి రాగా దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఓట్లతో గెలిచిన రాష్ట్రప్రభుత్వం ఎస్సీ ఎస్టీ పట్ల కక్షసాధింపు చర్యగా వ్యవహరించకుండా 30 గ్రూపుల నిబంధన ఎస్సీ కాలనీలకు మినహాయించాలని వేరే సామాజిక వర్గంతో గ్రూపులు కలిపినప్పుడు కులపరమైన తగవులు అనేక రకాలైన సమస్యలు వారి మధ్య తలెత్తే అవకాశం ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్సీ ఎస్టీ ప్రజలకు అండగా ఉండాలని డిపిఎఫ్ దళిత నాయకులు లేకుంటే రాష్ట్రమంతా కూడా ఆందోళన చేస్తామని చెప్పేసి హెచ్చరించారు ఈ కార్యక్రమానికి కొరివి వినయ్ కుమార్ గారూ ప్రకాష్ గారు భూపతి సునీల్ కుమార్ గారూ చంద్ర నాయక్ గారు మహిళా సంఘాలు డ్వాక్రా మహిళలు మరి కొందరు పాల్గొన్నారు

## అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



భీమవరం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని పుణికి పుచ్చుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పతాకాలతో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈర్యాలీ పట్టణంలోని ప్రకాశం చౌక్ సెంటర్ నుంచి ప్రారంభమై జువ్వలపాలెం రోడ్డు మీదగా డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానం వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. 27 ఏళ్ళ చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు అని రెండేళ్లపాటు బ్రిటిష్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన సీతారామరాజు తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు, జిల్లా యువజన అధికారి వి. కిషోర్, జిల్లా క్రీడా అభివృద్ధి సంస్థ అధికారి సురేంద్ర, డీఐ జి.వినాయకుడు, భీమవరం డివిజన్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి. ఏసుదాసు, ఆర్ఎన్ వి ఎస్ జి. శర్మ, జి టి వి. కుమార్, కె సి హెచ్ .సాయిరాం, ఏ. రామకోటేశ్వరరావు ఎన్ వి. ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు పాఠశాలల పిఈటిలు, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం



నరసాపురం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ క్లస్టర్ యూనిట్, మరియు బూత్ కన్వీనర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నరసాపురం నియోజకవర్గ అబ్జర్వర్, తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సమావేశానికి హాజరైన క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు మరియు బూత్ కన్వీనర్లకు పలు సలహాలు సూచనలు అందించారు. వైసిపి ప్రభుత్వం పోలింగ్ కేంద్రాలలో అవలంబిస్తున్న దారుణాలను వారికి వివరించి అటువంటి చర్యలు ఏమైనా జరిగేటప్పుడు మనం ఏ విధంగా వ్యవహరించాలో వారికి వివరించారు. ప్రతి కన్వీనర్లు ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీని ఆదరించే విధంగా తయారుచేయాలని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను బాధ్యతగా తీసుకొని పార్టీని బలపరచాలని నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని తిరిగి ఎగురవేయాలని ఆయన దిశానిర్దేశం చేసి పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, గుబ్బల నాగరాజు, సంధి నరసింహారావు, జోగిపండు, కొప్పాడ రవీంద్రనాథ్, సంకు భాస్కర నాయుడు, క్లస్టర్ ఇంన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి



బాపట్ల ప్రజా పాలన ప్రతి నిధి:ప్రతి ఒక్కరా దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని చందోలు ఎస్ఐ ఎస్.రాజశేఖర్ సూచించారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని రెడ్డిపాలెం సెంటర్ వద్ద వాహనాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు దిశ యాప్ డౌన్లోడ్ గురించి అవగాహన కల్పించి దిశ యాప్ ను డౌన్లోడ్ చేయించారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది, సచివాలయ మహిళ పోలీస్ ఉన్నారు.

## అమ్మఒడి తల్లులకు నయవంచన




నరసరావుపేట. జూన్ 29. (ప్రజాపాలన ప్రతినిధి) :అమ్మఒడి పథకంలో నిబంధనల పేరిట విద్యార్థుల తల్లులను సీఎం జగన్మో హన్ రెడ్డి నయవంచన చేస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు విమర్శించారు. నరసరావుపేట మండలం అరవపల్లి గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరు పేద విద్యార్థులకు అమ్మఒడి పథకాన్ని దూరం చేసేలా జగన్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల పేరిట ఐదు లక్షలకు పైగా లబ్ధి దారులను అనర్హులను చేశారని దుయ్యబట్టారు. మొదటి విడత రూ. 15 వేలు ఖాతాల్లో వేసి, తర్వాత ఏడాది రూ. 14 వేలు, ప్రస్తుతం రూ. 13 వేలకు కుదించి హామీలను తుంగలో తొక్కారన్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. విద్యుత్ బిల్లులు 300 యూనిట్లు దాటితే అనర్హులని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా అమ్మఒడి ఇస్తామని ఎన్నికల ముందు నమ్మబలికిన జగన్ అధికారంలోకి రాగానే ఒక్కరికే పరిమితం చేయడం, నిబంధనల పేరిట ప్రతి ఏటా లబ్ధిదారులు సంఖ్యను గణనీయంగా తగ్గించటం నయవంచన కాదా?అని ప్రశ్నించారు. అర్హులందరికీ అమ్మఒడి ప్రయోజనాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 29ప్రజాపాలన ప్రతినిధి: నగర పం చాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ మాడుగుల నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగింది ఈ స మావేశానికి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు హాజరయ్యారు ఈ సమావేశంలో భాగంగా కొన్ని పెం డింగ్ ఫైల్స్కు మోక్షం లభించింది ఈ కార్యక్రమంలో లో94 అంశాలతో కూడిన నగర పంచాయతీ కౌన్సిల్ అజెండాకుకౌన్సిలర్లు ఆమోదంతెలిపారుపట్టణంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా అధి కారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆదేశించారు. రూ. 80 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇంటింటికి తా గునీటి కుళాయి ( ఏ ఐ ఐ బి ప్రాజెక్ట్ )పనులు వేగ వంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారురా నున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప లు వార్డుల్లో మట్టి రోడ్ల కు గ్రావెల్ తోలాలని కోరిన టి డిపి కౌన్సిల్ సభ్యులుఅనంతరం కొంతమంది వ్యక్తుల నుండి తనకు ప్రాణహాని ఉందనిటిడిపి ఆరో వార్డు కౌన్సిలర్ షేక్ యాకుబ్ వలీకౌన్సిల్ దృష్టికి తీ సుకు వచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అపా ర్ట్మెంట్ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నామని న గర పంచాయతీ కమిషనర్ జయరామ్ వివరణ ఇ చ్చారు ఈసమావేశంలో వైసిపి -టిడిపి- జనసేన కౌన్సి ల్ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు , నగర పం చాయతీ కమిషనర్ డాక్టర్ జయరామ్ , ఏఈ ఫణిశ్రీని వాస్ మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## స్లో వాష్ గో అనే కార్యక్రమం నిర్వహించినరూరల్ సిఐ ఐ వి నాగేంద్ర కుమార్




కంచికచర్ల జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి:నందిగా మ పోలీస్ సబ్ డివిజన్ కంచికచర్ల పోలీస్ స్టేషన్ ప రిధిలో పరిటాల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుం డి కీసర టోల్ ప్లాజా వరకు జరుగుతున్న రోడ్డు ప్రమా దాల నివారణకు నందిగామ రూరల్ సిఐ ఐ వి నాగేం ద్ర కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నేటి తెల్లవారుజామున వాహనాల డ్రైవర్లు నిద్ర మత్తులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన సిఐ కీసర టోల్ ప్లాజా వద్ద బుధవా రం తెల్లవారుజామున వాహనాల డ్రైవర్లు టీ తాగం డి ప్రమాదాలు నివారించండి అంటూ స్వయంగా ప లువురు డ్రైవర్ లకు టీ అందజేశారు. ఈ కార్యక్రమం లో కంచికచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధి రవితేజ జన్మదిన వేడుకలు



భీమవరం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తనయుడు, రాష్ట్ర వైసిపి యువత నాయకుడు గ్రంధి రవితేజ జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని వీరమ్మ పార్క్ వద్ద మారోజు గణేష్, సతీష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, చీరల పంపిణీ నిర్వహించారు. అనంతరం ఇమ్మానియేలు చిల్డ్రన్స్ హెరీమ్ లో చాపాని శివగణేష్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఏఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కోడె యుగంధర్, ముద్దల కరుణకుమార్, సీతారామయ్య, సాలా శ్రీను, తుంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ముందుగా రవితేజ పేరున కేక్ కట్ చేసి అభిమానులకు, పార్టీ నాయకులకు పంపిణీ చేశారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 30, జూన్ 2022

## భారత్ మద్దతుకై ఐరోపా ఆరాటం

దేశవిస్తృత ప్రయోజనాలు, పుష్కల వాణిజ్య అవకాశాలు, రష్యా- ఉక్రెయిన్ ఉద్రిక్తతలతో మారుతున్న ప్రపంచ సమీకరణల మధ్య ప్రధాని మోదీ జర్మనీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకొంది. సాధారణంగా జి-7 సమావేశాలకు వర్ధమాన దేశాధినేతలను ఆహ్వానించడం చాలా అరుదు. 1970లో చమురు ఎగుమతులను నిలిపివేస్తూ సౌదీ అరేబియా రాజు ఫైసల్ నిర్ణయం తీసుకున్నారు. తత్ఫలితంగా ఏర్పడిన ఆర్థిక మాంద్యం ప్రపంచాన్ని కుదిపివేసింది. ఆ గడ్డు కాలంలోనే కొన్ని సంపన్న దేశాలు జి-7 కూటమి నేర్పాటు చేసుకున్నాయి. ఇందులో జర్మనీ ప్రముఖమైనది. రష్యా చమురు, గ్యాస్ దిగుమతులపై ఆంక్షలు విధించడం ద్వారా సైనికంగా రష్యా దూకుడును కట్టడి చేయడం, ఆర్థికంగా చైనాను నిలువరించడమే ప్రస్తుత జి-7 శిఖరాగ్ర సమావేశ లక్ష్యం. కార్ల్‌మార్క్స్ పుట్టినగడ్డపై జరిగిన ఈ శిఖరాగ్రంలో రష్యా మిత్ర దేశం భారత్ పాల్గొనడం చెప్పుకోదగిన విశేషం.ఐరోపాలో భారత్‌కు జర్మనీ ప్రధాన వాణిజ్య భాగస్వామి. ఓలాఫ్ షోల్స్ ఆధ్వర్యంలో నూతన సంకీర్ణ ప్రభుత్వం నెలకొన్న తర్వాత జర్మనీతో ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా బలోపేతం చేసుకోవడానికి న్యూఢిల్లీ సంకల్పించింది. సీనియర్ దౌత్యవేత్త, తెలుగువాడయిన పర్వతనేని హరీష్‌ను బెర్లిన్‌లో భారత రాయబారిగా మోదీ ప్రభుత్వం నియమించింది. మెకానికల్ ఇంజనీరింగ్లో పట్టభద్రుడయిన హరీష్, పారిశ్రామికాభివృద్ధిలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న జర్మనీకి రాయబారిగా వెళ్ళడం యాదృచ్ఛికం. ఇరుదేశాల మధ్య సంబంధాలను పెంపొందించడంలో భాగంగా హరీష్ చేసిన కృషిలో ప్రధాని మోదీ జి-7 సమావేశంలో అతిథిగా పాల్గొన్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత ఐరోపాలో అత్యధికంగా ప్రభావితమైన దేశం జర్మనీ. పూర్తిగా రష్యా ఇంధన దిగుమతులపై ఆధారపడ్డ జర్మనీ ఇప్పుడు పలు సమస్యలను ఎదుర్కొంటోంది. ఒక్క జర్మనీయే కాదు, రష్యన్ చమురు, గ్యాస్‌పై ఆధారపడ్డ అనేక యూరోపియన్ దేశాలు అగమ్యగోచర పరిస్థితి నెదుర్కొంటున్నాయి. తమ చమురు ఎగుమతులు పెంచడం ద్వారా ఐరోపాను ఆదుకుంటామని ఖతర్, సౌదీ అరేబియా హామీ ఇస్తే గానీ రష్యాను ఐరోపాలో ఏకాకిగా చేయడం దాదాపు అసాధ్యం. అమెరికా శతవిధాలుగా ప్రయత్నిస్తున్నా ఈ రెండు గల్ఫ్ దేశాలు ఆ హామీ నిచ్చేందుకు ససేమిరా అంటున్నాయి.రష్యా నుంచి చమురు దిగుమతుల విషయంలో ఐరోపాపై లేని ఆంక్షలు ఇతరులపై ఎందుకంటూ భారత్ ప్రశ్నిస్తోంది. రష్యా చమురును భారత్ భారీగా దిగుమతి చేసుకోవడం అమెరికా, ఐరోపాకు నచ్చడం లేదు. పైగా ఐరోపా ఆశించిన విధంగా ఉక్రెయిన్‌పై రష్యా దురాగతాన్ని భారత్ ఖండించలేదు. ఐక్యరాజ్యసమితిలో సంబంధిత అంశాలపై ఓటింగ్‌లో భారత్ పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలో భారత్‌ను వీలయినంతగా మచ్చిక చేసుకోవడం ద్వారా తమ చమురు అవసరాల అనివార్యత గురించి చెప్పడానికి జర్మనీ ప్రయత్నిస్తోంది. వస్తూత్పత్తుల ఎగుమతులలో తమకు పోటీదారయిన చైనాను కట్టడి చేయడానికి కూడా జర్మనీకి భారత్ అవసరం ఎంతైనా ఉంది. సైనికంగా కూడ భారత్‌తో పరస్పర ప్రయోజనాత్మక సంబంధాలను జర్మనీ ఆశిస్తోంది. బోష్ పంపుల ద్వారా జర్మనీ పారిశ్రామిక నైపుణ్యత భారత్‌లోని సామాన్యులకు కూడా తెలుసు. బెంజ్, సిమెన్స్ మొదలగు అనేక దిగ్గజ సంస్థలు భారత్ మార్కెట్‌లో దశాబ్దాలుగా ప్రాబల్యం వహిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య సంయుక్త రంగంలో 1600 సంస్థలున్నాయి. ఐరోపాలోకెల్లా అత్యధికంగా జర్మనీ నుంచి భారత్‌లో 13.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులున్నాయి. తాజాగా ఈ వ్యాపార సంబంధాలు మరో మైలురాయిని దాటనున్నాయి.పర్యావరణంపై విషమ ప్రభావం చూపుతున్న కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి అనేక దేశాలతో పాటు భారత్ కూడా ప్రయత్నిస్తోంది. 2050 సంవత్సరం వరకు దేశంలో 80 శాతం విద్యుత్తును పునరుత్పాదక విధానంలో పెంచి బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిని పూర్తిగా తగ్గించాలని కేంద్రం ఆశిస్తోంది. ప్రస్తుతం 100 గిగావాట్ల వ్యవస్థాపిత పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉన్న భారత్ 2030 నాటికి దాన్ని ఇంచుమించు 450 గిగా వాట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకొంది. ఈ క్రమంలో పునరుత్పాదక శక్తిపై పెట్టుబడులు కీలకమైనవి. ఆ పెట్టుబడులను సమకూర్చగల సామర్థ్యం జర్మనీకి ఉన్నది. పునరుత్పాదక ఇంధన కార్యక్రమానికిగాను భారతదేశానికి 10 బిలియన్ యూరోల సహాయం చేయడానికి జర్మనీ సూత్రప్రాయంగా అంగీకరించింది. ప్రముఖ పారిశ్రామికవేత్తలు అదానీ, అంబానీ కూడా పునరుత్పాదక ఇంధన రంగంలో గత కొంత కాలంగా భారీ పెట్టుబడులు పెడుతుండడం గమనార్హం. పది బిలియన్ డాలర్లను ఈ రంగంలో మదుపు చేయనున్నట్లు అంబానీ ప్రకటించారు. అంతే కాకుండా ప్రపంచంలో కెల్లా పెద్దదైన సౌర శక్తితో నడిచే విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పేందుకు కూడా ఆయన సిద్ధమవుతున్నారు. అదే విధంగా అదానీ కూడా పర్యావరణ పరిరక్షణ పేర దేశ విద్యుదుత్పత్తి రంగంలో ప్రముఖ స్థానాన్ని సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో 10 గిగావాట్‌ల సౌర విద్యుత్ ప్రాజెక్టును నెలకొల్పడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో అదానీ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఈ రంగంలో తమ కార్యకలాపాలను దేశ వ్యాప్తంగా విస్తరింప చేసేందుకు ఆయన సంసిద్ధమవుతున్నారు. ఇవన్నీ సజావుగా ముందుకు సాగాలంటే మున్ముందు జర్మనీ సహాయం అవసరం.

# జీవన్మరణ పోరులో శివసేన



ఎమ్మెల్యేలను ఇతర రాష్ట్రాలకు విహార యాత్రలకై తీసుకెళ్లి తిరుగుబాటు చేయించడం భారత రాజకీయాలకు కొత్త కాదు. రెండు దశాబ్దాల క్రితం నరేంద్రమోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కావడానికి ఈ రిసార్ట్ రాజకీయాలే ప్రేరణ కలిగించాయి. మోదీ కృషి మూలంగానే 1995 మార్చిలో గుజరాత్ అసెంబ్లీలోని 182 స్థానాల్లో 121 స్థానాలను బిజెపి గెలుచుకున్నది. ముఖ్యమంత్రి పదవికై కేశు భాయిపటేల్, శంకర్‌సింగ్ వాఘేలాల మధ్య పోటీ ఏర్పడగా సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని కురువృద్ధుడైన కేశు భాయి పటేల్‌కు బిజెపి జాతీయ నాయకత్వం అవకాశం ఇచ్చింది. అప్పటివరకూ శంకర్ సింగ్ వాఘేలా మోటార్ సైకిల్ వెనుక కూర్చుని రాష్ట్రమంతటా తిరిగిన మోదీ ఆ తర్వాత తానే రాష్ట్రంలో ఒక కీలక శక్తిగా మారారు. 1995 ఆగస్టులో జరిగిన స్థానిక ఎన్నికల్లో 19 జిల్లా పరిషత్‌లలో 18 పరిషత్‌లను బిజెపి గెలిచిన తర్వాత మోదీకి గుజరాత్ రాజకీయాల్లో తిరుగులేకుండా పోయింది. 1995 సెప్టెంబర్‌లో కేశుభాయి పటేల్ విదేశీ యాత్రకు వెళ్లినప్పుడు శంకర్‌సింగ్ వాఘేలా తన వర్గం ఎమ్మెల్యేలను తీసుకుని ఖజురాహోకు వెళ్లారు. ప్రభుత్వ పాలనలోను, పార్టీ రాజకీయాల్లోనూ మోదీ జోక్యాన్ని వాఘేలా నిరసించారు. తన ప్రాధాన్యత ఏముందన్నది ఆయన ప్రశ్నించారు. దీనితో బిజెపి అధిష్టానం మోదీని గుజరాత్ పార్టీలో సంస్థాగత వ్యవహారాలనుంచి తప్పించి ఢిల్లీకి పిలిపించింది. మధ్యే మార్గంగా సురేశ్ మెహతాను నియమించింది. అయితే రాజకీయ సంక్షోభాన్ని ఆపలేకపోయింది. కొద్ది కాలం రాష్ట్రపతి పాలన తర్వాత వాఘేలా ఏడాది పాటు కాంగ్రెస్ మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాతి ఎన్నికల్లో బిజెపి గెలిచి కేశుభాయి పటేల్ ముఖ్యమంత్రి అయినప్పటికీ అనారోగ్య కారణాల వల్ల రాజీనామా చేయాల్సివచ్చింది. ఈ మధ్య కాలంలో మోదీ ఢిల్లీ నుంచి చక్రం తిప్పి 2001లో తనను గుజరాత్ ముఖ్యమంత్రిగా తప్పనిసరిగా పంపాల్సిన పరిస్థితి కల్పించారు. అప్పటికి ఆయన ఎమ్మెల్యే కూడా కాదు. ఆయనకు ఒక నియోజకవర్గం కూడా లేదు. ప్రధానమంత్రి పీవీ నరసింహారావే 1995లో గుజరాత్ రాజకీయ సంక్షోభానికి కారణమని అద్వాణీ ఆరోపించారు. వాఘేలా, ఆయన బృందానికి ఖజురాహోలో బస ఏర్పాటు చేసేందుకు నాటి కేంద్ర మంత్రి విసి శుక్లా ఢిల్లీ నుంచి అక్కడి కలెక్టర్‌కు ఫోన్ చేశారన్నది ఆ ఆరోపణలో భాగం. ఇదే నిజమైతే రిసార్ట్ రాజకీయాల ఫలితంగా తాను నాయకుడుగా అవతరించే అవకాశం కల్పించినందుకు నరేంద్రమోదీ నాటి ప్రధాని పివికి కృతజ్ఞుడై ఉండాలి. పీవీ రాజనీతి మూలంగా బిజెపి నుంచి విడివడిన శంకర్‌సింగ్ వాఘేలాను తర్వాతి అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా సోనియా ప్రకటించి ఉంటే గుజరాత్ రాజకీయాలు ఎలా ఉండేవో, దేశ రాజకీయాలు ఎలా మారేవో అన్న చర్చ ఇప్పుడు అప్రస్తుతం.సరిగ్గా 27 సంవత్సరాల తర్వాత మహారాష్ట్రలో గుజరాత్ తరహా పరిణామాలు కనపడుతున్నాయి. ప్రతిపక్షాలన్నీ ఢిల్లీలో సమావేశమై రాష్ట్రపతి అభ్యర్థి గురించి తర్జనభర్జన పడుతున్న సమయంలో జూన్ 21న అనూహ్యంగా మహారాష్ట్ర పట్టణాభివృద్ధి మంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో దాదాపు 40మంది శివసేన ఎమ్మెల్యేలు సూరత్‌లోని లీ మెరిడియన్ హోటల్‌లో ప్రత్యక్షమయ్యారు. గుజరాత్ పోలీసులు వారికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించారు. హోటల్, ఆ చుట్టుప్రక్కల పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆ మరునాడు వారిని గుజరాత్ పోలీసుల పర్యవేక్షణలో విమానాశ్రయానికి తీసుకువెళ్లి మరో బిజెపి పాలిత రాష్ట్రమైన అస్సాం రాజధాని గౌహతికి తరలించారు. అక్కడ హోటల్ రాడిసన్ బ్లూలో వారికి విలాసవంతమైన సౌకర్యాలు కల్పించారు. ఎమ్మెల్యేల తరలింపునకు ఏడు ఛార్టర్డ్ విమానాలను అద్దెకు తీసుకున్నారు. వారిలో కొందరికి కేంద్ర ప్రభుత్వం వై ప్లస్ భద్రతను కూడా కల్పించింది. మహారాష్ట్రలో ఎన్‌సిపి%--%కాంగ్రెస్‌లతో కలిసి శివసేన ఏర్పర్చుకున్న మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం నుంచి తప్పుకోవాలన్నదే ఏక్‌నాథ్ షిండే డిమాండ్. ఏక్‌నాథ్ షిండే శివసేనను చీల్చి తన వర్గాన్ని బిజెపిలో చేరుస్తారా, లేదా బిజెపికి మద్దతునిస్తారా? తన వర్గంతో ఒకసారి ముంబైకి చేరుకుని అసెంబ్లీలో ప్రవేశించిన తర్వాత ఏమి జరుగుతుంది అన్న ఆసక్తిని ప్రక్కన పెడితే, రెండోసారి ఉద్ధవ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి ఈసారి పకడ్బందీగా ప్రణాళికలు వేస్తోందని అర్థమవుతోంది. వాణిజ్య రాజధాని ముంబై ఉన్న మహారాష్ట్రను బిజెపి ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోవడానికి సిద్ధంగా లేదు. 2019 నవంబర్‌లో బిజెపి ఇదే విధంగా ఎన్‌సిపిని చీల్చేందుకు ప్రయత్నం చేసింది. గవర్నర్ కోషియారి అర్ధరాత్రే రాష్ట్రపతి పాలన ఎత్తివేతకు సిఫారసు చేస్తూ కేంద్రానికి లేఖను పంపారు. కేంద్ర కేబినెట్ సమావేశం కాకుండానే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అర్ధరాత్రి వేళ తన ప్రత్యేక అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రభుత్వ నిబంధనల్లో రూల్ నంబర్ 12 ప్రకారం మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన ఎత్తివేతకు సిఫారసు చేశారు. ఆ వెంటనే రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఈ సిఫారసును అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అర్ధరాత్రి ఏమిటి నాకీ పని అని ఆయన కనీసం ప్రశ్నించను కూడా ప్రశ్నించలేదు. హోం సెక్రటరీ తెల్లవారు జామున డిజిటల్ సంతకం చేయడంతో గెజిట్‌లో కూడా రాష్ట్రపతి ఉత్తర్వులు ముద్రితమయ్యాయి. అప్పటికే దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్‌సిపి చీలిక వర్గం నేత అజిత్ పవార్ రాజభవన్‌కు చేరుకున్నారు. ఉదయం 7.30 ప్రాంతంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే శరద్ పవార్ ఎన్‌సిపి చీలిపోకుండా అడ్డుకోవడంతో బిజెపి తంత్రం బెడిసి కొట్టింది. ఈ ప్రయత్నాల తర్వాతే శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిజానికి మహారాష్ట్ర రాజకీయాల్లో తన ప్రాబల్యాన్ని కాపాడుకోవడానికై సంఘర్షిస్తున్న శివసేనను బలహీనపరిచేందుకు బిజెపి ప్రయత్నించకుండా ఉంటే, శివసేన ఓటు బ్యాంకులో చొచ్చుకుపోవాలని అనుకోకుండా ఉంటే, వాజపేయి%--%అద్వాణీ హయాంలో ఇచ్చిన గౌరవాన్ని కొనసాగిస్తూ, శివసేనను తన సహజ భాగస్వామిగా భావించి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను ఇచ్చి ఉంటే ఆ పార్టీ బిజెపికి గుడ్‌బై చెప్పేది కాదు. మోదీ ప్రభుత్వానికి రాష్ట్రపతి పాలన విధించాల్సిన అవసరం ఉండేది కాదు. ఎన్‌సిపిని చీల్చి అర్ధరాత్రి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నాలు చేయాల్సి వచ్చేది కాదు. మళ్లీ మూడేళ్ల తర్వాత పట్టువదలని విక్రమార్కుడి లాగా శివసేనను చీల్చేందుకు ఇప్పుడు తెరవెనుక తంత్రాన్ని నడపాల్సి వచ్చేది కాదు. 2014లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారత రాజకీయాల్లో ప్రబల శక్తిగా అవతరించిన తర్వాత బిజెపి విజృంభణలో భాగంగా జరుగుతున్న పరిణామాలివి. ఉత్తరప్రదేశ్‌లో రెండోసారి బిజెపి అఖండ విజయం సాధించిన తర్వాత చాలా మంది మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం ఇక ఎంతకాలం కొనసాగబోదని ఊహించారు. ఇప్పుడు అదే విధంగా మోదీ పావులు కదుపుతున్నారు. ఈ ఎత్తుగడలు విజయవంతం అయితే శివసేన పూర్తిగా బలహీనమవుతుంది. మహారాష్ట్రలో బిజెపిని ఎదిరించే శక్తులు కూడా బలహీనమవుతాయని ఆయన అంచనా కావచ్చు. ఒక మహారాష్ట్ర స్వాభిమానానికి ప్రతీకగా కొన్ని దశాబ్దాలుగా వెలుగొందుతోన్న ఒక ప్రాంతీయ పార్టీ అస్తిత్వానికి పరీక్ష.విచిత్రమేమంటే 2019లో దేవేంద్ర ఫడ్నవీస్‌ను ముఖ్యమంత్రి చేసేందుకు ఉత్సుకత ప్రదర్శించిన గవర్నర్ కోషియారీ గత కొద్ది రోజులుగా మౌనంగా ఉన్నారు. అధికార పార్టీ శివసేనలో మెజారిటీ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లినప్పటికీ, ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ గవర్నర్ చూసీ చూడనట్లున్నారు. ఈ వర్గం తమ నేతగా ఏక్‌నాథ్ షిండేను ప్రకటించింది. మరో వైపు 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని శివసేన డిప్యూటీ స్పీకర్‌ను కోరింది. దేశంలోని ఒక అతిపెద్ద రాష్ట్రంలో సుదీర్ఘకాలం రాజకీయ సంక్షోభం కొనసాగుతుంటే, పరిపాలన అస్తవ్యస్తంగా మారితే గవర్నర్ ఎందుకు మౌనం పాటిస్తున్నారు? ఇలాంటి సమయంలో తన స్వంత విచక్షణ ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునే అధికారాలు ఆయనకు ఉన్నాయి. సాధారణంగా గవర్నర్ మంత్రిమండలి సలహా ప్రకారం వ్యవహరించాలి. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి అస్థిరంగా మారుతుందని అనిపించినప్పుడు గవర్నర్‌కు రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారాలను ఉపయోగించుకునే అవకాశాలున్నాయి. శాసనసభను ఆయన తనంతట తాను సమావేశపరచాల్సిందిగా కోరవచ్చు. గతంలో యూపీ, తమిళనాడు, రాజస్థాన్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో గవర్నర్ ఇలాంటి అధికారాలు ఉపయోగించుకున్న సందర్భాలున్నాయి. బలాబలాలు శాసనసభలో తేలాలన్నది న్యాయవ్యవస్థ అనేక సందర్భాల్లో ప్రకటించింది. ఎందుకనో ఈసారి మహారాష్ట్ర గవర్నర్ కేంద్ర ఆదేశాలకోసం ఎదురు చూస్తూ ఉన్నారు. దాదాపు తొమ్మిది రోజులుగా రిసార్ట్ రాజకీయాలు నడుస్తున్నా ఆయన ఎలాంటి స్వతంత్ర నిర్ణయం తీసుకోలేదు. మన దేశంలో రాష్ట్రపతి, గవర్నర్ వ్యవస్థలు బిజెపి హయాంలో కూడా ఏ విధంగా పనిచేస్తున్నాయో 2019 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రపతి, గవర్నర్ వ్యవహరించిన తీరు స్పష్టం చేస్తుంది. ఈ నేపథ్యంలో రాబోయే 15వ రాష్ట్రపతి ఏ విధంగా వ్యవహరిస్తారో ఊహించవచ్చు.

## ప్రాతినిధ్యమే రాజకీయంగా కీలకం

ద్రౌపది ముర్ము 64 ఏండ్ల ఆదివాసీ విద్యాధికురాలు. రాష్ట్రపతి రేస్‌లో అకస్మాత్తుగా ఎన్డీయే అభ్యర్థిగా తెర మీదికి వచ్చారు. ఆమె పేరు ప్రకటించడమే ప్రతిపక్షాలను ఎందుకు అంతగా కలవరపరిచిందో ఆశ్చర్యం వేసింది.భారతీయ జనతా పార్టీ ఇటువంటి ప్రయోగాలు అనేకం చేసి రాటు తేలిపోయింది. 2014లో ప్రధానిగా రేసులో ఉన్న నరేంద్ర మోదీ తాను ఒక బీసీ బిడ్డననీ, రాజకీయ అణచివేత, అస్పృశ్యతను అనుభవించినవాడిననీ చెప్పుకున్నారు. తరాలుగా ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశాల్లో తీవ్ర అణచివేతనూ, అవకాశ లేమినీ అనుభవిస్తున్న ఒక పెద్ద వర్గం నరేంద్రమోదీని మోసిన ఫలితం అందరం కళ్ళతో చూసినం. ప్రతిపక్షాలు రాష్ట్రపతి స్వతంత్రత పెరగాలని... విస్తృత ప్రజా సంబంధాలు, దేశం శక్తిమంతం అయ్యే రాజ్యాంగ వ్యవస్థల కోసం నిలబడి, కలబడే వ్యక్తిని ముందే వెతికి ప్రకటిస్తే చర్చ ముర్ము చుట్టు కాకుండా మరోలా ఉండేది. రాష్ట్రపతి ఎలక్టోరల్ కాలేజీలో ఎక్కువ ఓట్లు తమకు ఉన్నప్పుడు విస్తృత ఆమోదంతో అభ్యర్థిని ముందే ప్రకటించడంతో పాటు మద్దతును కూడగడితే బాగుండేది. వాజ్‌పేయి గవర్నమెంట్‌లో మంత్రిగా పనిచేసిన మాజీ ఐఏఎస్ ఆఫీసర్, బీజేపీతో సుదీర్ఘ అనుబంధం, ప్రయాణం ఉన్న యశ్వంత్ సిన్హా పేరును ప్రతిపక్షాలు ప్రకటించాయి. ద్రౌపది ముర్ము పేరు ప్రకటనతో మర్మం ఏదైనా ధర్మమేనేమో అనే సాఫ్ట్‌కార్నర్ అప్పుడే ఏర్పడడం మనం గమనిస్తున్నాం. ముర్మును బ్రాండింగ్ చేయడం మోదీ వెంటనే మొదలు పెట్టినారు. ఆదివాసీని ప్రకటించి ఏం లాభం...? ఆమె రబ్బర్ స్టాంప్ మాత్రమే కదా అన్నవాళ్లు వెంకయ్యనాయుడు రాష్ట్రపతి అభ్యర్థి కావాలని ఎందుకు అంగలార్చారు? మాయావతి రాష్ట్రపతి కోసమే బీజేపీతో సఖ్యంగా ఉంటోందని ప్రచారం కొంత మంది ఎందుకు చేశారు? గోపాలకృష్ణ గాంధీని, శరద్‌పవార్‌ను అడిగినవాళ్లు మాయావతిని ఎందుకు అడగలేదు? ప్రధానమంత్రి కావాలని కోరుకున్న చమార్ ఆడబిడ్డ రాష్ట్రపతి అభ్యర్థిగా ఉంటే చర్చవేరే తీరుగా ఉండేది కదా? గత అనుభవం ప్రకారం ఏ గవర్నర్, రాష్ట్రపతి అభ్యర్థీ... తమ వర్గాల, లేదా వ్యవస్థల కోసం ముఖ్యమంత్రుల్ని, ప్రధానమంత్రుల్ని నిలదీస్తారని ఎవరూ ఆశించడం లేదు. అది వర్తమానంలో ఒక విషాదం. ఆదివాసీలకు ముర్ము ఏంచేశారు? అని రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా ప్రశ్నించడం గురువిందగింజ సామెతకు పదిరెట్లు అపహాస్యంగా ఉంటుంది.బీజేపీలో అన్ని పదవులూ అనుభవించి కొడుకుకు ప్రాతినిధ్యం కోసం బయటకు వచ్చి, తన పదవీ కాలంలో ఒక రాజ్యాంగ విలువ గురించీ, ఏ ఒక్క వ్యవస్థల పతనం, అమ్మకాల గురించీ మాట్లాడని సిన్హా ఇప్పుడు ముర్మును అని ఏమి లాభం? దేశ స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు జరుగుతున్నవేళ మునుపెన్నడూ లేనంత అణచివేత, దోపిడీ ఆదివాసీలపై కొనసాగుతోంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై మొదటి సాయుధ తిరుగుబాటు చేసిన సంతాల్ తెగ వారసురాలు ద్రౌపది ముర్ము... ఇప్పుడు ఆదివాసీల సమస్యలకు కనీసం పునఃసమీక్ష అవసరమని ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తుందని కూడా ఎవరూ ఆశించకున్నా... ఆమే ఒడిషాలోని మయూర్‌భంజ్ నుండి 280 కిలోమీటర్లు రోడ్డు వెంట భువనేశ్వర్ చేరినప్పుడు వెల్లివెరిసిన ఆనందాన్ని ఎట్లా అర్థం చేసుకోవాలి? ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రాతినిధ్యం కనీస సవ్య పొందికను కలిగి ఉండాలని అణగారిన వర్గాలు కోరుకుంటున్నాయని గుర్తించమంటున్నాం. భవిష్యత్తులో ఏ రాజకీయ పదవికైనా పోటీ వచ్చినప్పుడు 'గేమ్ చేంజర్' నిర్ణయాలు ఉంటాయని గమనించమంటున్నాం.

## దుల్హన్ స్కీమ్ వెంటనే అమలు పరచాలి:మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య




నందిగామ జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి: మైనారిటీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రద్దు చేసిన దులహన్ స్కీం వెంటనే అమలు చేయా లని, రంజాన్ తోఫాలు అందజేయాలని, ముస్లిం మై నార్టీ నిధులను తక్షణమే విడుదల చేసి మైనారిటీల అభివృద్ధికి నిధులను సద్వినియోగపరచాలని తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంటరీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. కరీముల్లా, రాష్ట్ర, పార్లమెంట్, నియో జకవర్గ మైనారిటీ నాయకులు, తెదేపా నేతలతో కలి సి మాజీ శాసనసభ్యురాల తంగిరాల సౌమ్యరెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేసిన అనం తరం మాట్లాడుతూలిమైనారిటీలకు అండగా ఉంటా మని చెప్పి అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ పథకా లు ఇస్తామని చెప్పి వారి బోర్ బ్యాంకును క్యాష్ చేసు కున్నారన్నారుఅధికారంలోకి రాగానే దులహన్ స్కీ మును లక్ష రూపాయలు చేస్తామని చెప్పిఅధికారం లోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా దులహన్ స్కీం జాడే లేదు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఈ స్కీము ను విస్మరించిందన్నారుగత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పవిత్ర రంజాన్ మాసం ముగించుకొని ప్ర తి పేద ముస్లిం కుటుంబం ఆనాడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన నాణ్యమైన రంజాన్ తోఫాతో ఇం టిల్లిపాదికి సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకునే వారన్నారుదులహన్ స్కీంను తక్షణమే అమలులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

## తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర దేవా దాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కొట్టు స త్యనారాయణ,సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి: శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కొట్టు సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సా మినేని ఉదయభానుదేవాదాయ శాఖ ఉన్నతాధికా రులు తదితరులు దర్శించుకున్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ బలుసుపాడు గ్రామం గురుధామ్ కు కంచి కామకోటి పీఠాధిపతులైన శ్రీ శం కర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి రావడం జరిగిందని వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివ ర్యులతో దర్శించుకోవడం జరిగిందని అలాగే నియో జకవర్గంలోని పెనుగంచిప్రోలు గోపయ్య సమేత తి రుపతమ్మ వారిని కూడా దర్శించుకోవడం జరిగింద ని,అదేవిధంగా పీఠాధిపతులైన శంకర విజయేంద్ర స రస్వతి రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధి పై కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని,త ప్పకుండా వారి సూచనలు పాటించి దేవాలయాల అ భివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మరో 3 లక్షల మందికి కొత్త పింఛన్లు

### లబ్ధిదారులకు జూలై 19న మంజూరు పత్రాలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో కొత్తగా మరో 3 లక్షల 98 మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే విధానానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనూ ప్రభుత్వం 1.50 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసింది.తర్వాత డిసెంబర్ 1 నుంచి ఈ ఏడాది జూన్ 15వ తేదీ మధ్య పింఛన్ల కోసం అందిన దరఖాస్తులపై ఈ నెల 15%--%23 తేదీల మధ్య రెండు విడతలుగా పరిశీలన చేసి దాదాపు 3 లక్షల మందిని అర్హులుగా తేల్చారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ జూలై 19న పింఛను మంజూరు పత్రంతోపాటు పింఛన్ కార్డు, పాస్‌బుక్‌లను అందజేయనున్నట్టు సెర్ప్ సీఈవో ఇంతియాజ్ అహ్మద్ 'సాక్షి'కి వివరించారు.నవరత్న కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాలతో అనర్హులుగా గుర్తించబడి తదుపరి పరిశీలనలో అర్హులుగా గుర్తించిన వారికి జూలై 19న ప్రత్యేకంగా ఆయా పథకాల లబ్ధిని అర్హులకు అందజేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 24న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి కూడా అదే రోజున మంజూరు పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సెర్ప్ సీఈవో ఇంతియాజ్ వివరించారు. ఇదిలా ఉండగా, జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వం ఇప్పటిదాకా దాదాపు 20 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసిందని అధికారులు వెల్లడించారు.

# ప్రజలు మళ్ళీ జగన్ ను సీఎం ను చేయాలని కోరుకుంటున్నారు

### నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.జూన్ 29 .(ప్రజా పాలన ప్రతినిధి): ప్రజలం దరూ సంక్షేమ పథకాలను అందుకుంటూ ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉన్నారని ప్రజలందరూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని సీఎం ను చేయాలని కోరుకుం టున్నారని నరసరావు పేట శాసన సభ్యులు గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. . రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని ఎడ్వర్డ్ పేటలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఎమ్మెల్యే గోపిరెడ్డి వెళ్లి మూడు సంవత్సరాలు ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కనకతప్పట్లతో పూలమాలతో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వైయస్సార్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. అడ్వకేట్ పేట గ్రామంలో 900 ఓటింగ్ అని, ఈ గ్రామ ము చిన్న గ్రామం అని అన్నారు. వైయస్సార్ పార్టీకి అండగా ఉంటూ గ్రామ ప్రజలందరూ మంచి మెజార్టీకి తీసుకొస్తున్నారని అన్నారు. గ్రామంలో లో వాలంటరీ వ్యవస్థ చాలా బాగా పని చేస్తుందని అన్నారు. అన్న ప్రకారం టైం ప్రకారం సంక్షేమ పథకాలను సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. ఎడ్మిట్ పేటకు ఇప్పటివరకు 6 కోట్ల 28 లక్షల రూపాయలు నిధులు ఇచ్చామని తెలిపారు. గ్రామానికి రావడానికి 90 లక్షల రూపాయల నిధులతో రోడ్డు ఏర్పాటు చేశామని తెలిపారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా 12 లక్షల 50 వేల తో స్కూల్ ని డెవలప్మెంట్ చేశామని, స్కూల్ కాంపౌండ్ వాల్ కు రెండు లక్షల ఖర్చు చేశామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి నాలుగు లక్షల 90 వేల రూపాయలను అందించామని, డిజిటల్ లైబ్రరీని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మంచినీటికి ప్రజలు ఇబ్బంది పడుతు న్నారని ఆరోఓ ప్లాంట్ ను ఎంపీ నిధులతో ఏర్పాటు చేశామని తెలిపారు. ముస్లిం మైనార్టీ ప్రజలు ఈద్ గాకు కాంపౌండ్ వాల్ ను అడిగారని ఎమ్మెల్యే గ్రాండ్ తో కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని తెలిపారు. కొత్తపల్లి సమీపంలో ఉ న్న ఈ గ్రామాన్ని అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు అందించామని తెలిపారు. గ్రామంలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అందరూ మరల రానున్న 2024 ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేస్తామని వారు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్వర్డ్ పేట గ్రామ వై ఎన్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే గ్రంధి సమీక్ష



భీమవరం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని రెండవ పట్టణంలోని ఆదర్శనగర్ లో ఏర్పాటు చేయగా ఈ విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడి జూలై 4 తేదీన స్వయంగా ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలకడానికి అనంతరం జరిగే బహిరంగ సభకు సంబంధించి ప్రజలు భారీగా హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లపై శాసనసభ్యులు, అల్లూరి జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గ్రంధి శ్రీనివాస్ బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, వెలుగు, మండల పరిషత్ అధికారులతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన 125వ జయంతి ఉత్సవాలను అధికారికంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా జూలై 4న భీమవరం వస్తున్న సందర్భంగా ఆయనకు నియోజకవర్గం నుండి ఘన స్వాగతం పలుకుతామని ఇందుకు సంబంధించి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు, పట్టణ పరిధిలోని వార్డులకు బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వారీగా బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు వారికి భోజన సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని ప్రతి బస్సులోను త్రాగునీటి ని అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రధాని పర్యటన ఉదయం జరుగుతున్న నేపథ్యంలో నిర్ణీత సమయంలోనే ప్రజలు బహిరంగ సభకు చేరుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. తన హయాంలో అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిలు హాజరు కానుండటం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేస్తున్నామన్నారు. సీతారామరాజు ఏ ఒక్క వర్గానికో పరిమితం కారని, అన్ని వర్గాలకు సంబంధించిన నాయకుడని అన్నారు. ప్రజలు కూడా సీతారామరాజు విగ్రహం ఏర్పాటు పట్ల అత్యంత సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వారం రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా సీతారామరాజు జయంతోత్సవాలను అట్టహాసంగా నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసిందన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో వీరవాసరం తహసిల్దార్ మేడిది సుందరరాజు, ఎంపిడివో జి.పద్మ, ఇన్చార్జి ఎంపిడివో శామ్యూల్, వెలుగు ఏపిఎం అమీరున్నీసా, రవికుమార్, మెప్మా నుండి నీవోలు జయకృష్ణ, శాంతిలు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందిని సన్మానించిన మాచర్ల ఎమ్మెల్యే





కారంపూడి...జూన్29...ప్రజాపాలన... ప్రతినిధి :మండల కేంద్రమైన కారంపూడిలో సచివాలయ ఉద్యోగులకు ప్రొబిషన్ డిక్లేర్ చేసిన సందర్భంగా సచివాలయ ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రశాం గించారు. ప్రజాసంకల్పయాత్రలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను అని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి అయినా వెంటనే సచివాలయలను ఏర్పాటు చేసి సుమారు 4లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు ఉద్యోగం ఇవ్వటమే కాకుండా వారి ఉద్యోగ భద్రత కోసం ప్రొబిషన్ పీరియడ్ ను డిక్లేర్ చేసి సచివాలయ ఉద్యోగుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారాని ఎమ్మెల్యే అన్నారు. సచివాలయ ఉద్యోగుల పనితీరు కూడా అద్భుతంగా ఉందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందించటంలో సచివాలయ ఉద్యోగుల పాత్ర అభినందనీయమని అయన అన్నారు. ముఖ్యంగా కారంపూడి మండలంలో సచివాలయ ఉద్యోగులు మంచిగా పనిచేస్తున్నారని అందుకు సహకరించిన ఎంపిడివో బి. బాలునాయక్ ను ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగులందరిని ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యే పిన్నెల్లిని ఘనంగా సత్కరించారు. ప్రొబిషన్ పీరియడ్ పూర్తిచేసుకున్న సచివాలయ ఉద్యోగులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు . కార్యక్రమనికి ముందు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి. బాలునాయక్, ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్. షఫీ, తహసీల్దార్ జె. ప్రసాదరావు, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, ఈఓపిఆర్డి సత్యప్రసాద్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు షేక్. అక్బర్ జానీ భాషా, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం, పాతూరి. రామిరెడ్డి, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు అంతరగడ్డ. ఏసోబు, యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, కారంపూడి పంచాయతీ ఉపసర్పంచ్ సురే. అంకారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండా. శ్రీనివాసరావు, కారాల పాటి. సుబ్బారావు, చితిరాల. కోటేశ్వరరావు, సురే. సుబ్రహ్మణ్యం, ఒప్పిచర్ల సర్పంచ్ అంజయ్య, విద్య కమిటీ చైర్మన్ షేక్. నాగుల్ మీరా, అతుకూరి. గోపి, చింతపల్లి. శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆగస్టులో ప్రత్యక్ష కార్యాచరణ: అంబటి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 29 : అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆగస్టులో ప్రత్యక్ష కార్యాచరణకు విజయవాడ కేంద్రంగా ఏపీయూడబ్ల్యూజే సిద్ధమౌతుందని ఐజేయూ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన బుధవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదన్నారు. జర్నలిస్టుల సంక్షేమకార్యక్రమాలను అమలు పర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని, వాటి పరిష్కారం కోసం యూనియన్ ద్వారా అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ పెడచెవిన పెట్టడం శోచనీయమన్నారు. ఇందుకు విజయవాడ వేదికగా మరోసారి పెద్ద ఎత్తున జర్నలిస్టులతో ఓ ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టి ఆపై మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఉపాధ్యక్షులు కె. జయరాజ్, యూనియన్ అర్బన్ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు, ఆర్ వసంత్, కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, జి. రామారావు, షేక్ బాబు, దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, నగర అధ్యక్షులు ఎంవీ సుబ్బారావు, యూనియన్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిషేధిత భూముల జాబితా తొలగింపు గడువుపొడగించాలనిఆర్డీవో రవీందర్ రావు కి వినతి పత్రం



నందిగామ జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధినిషేధిత భూముల జాబితా సెక్షన్ 22 ఏ తొలగింపు గడువు పొడిగించాలని నందిగామ ఆర్ డి ఓకి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్జీ ఇవ్వటం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత భూముల జాబితా లో సెక్షన్ 22 ఏ తొల గింపు కార్యక్రమాన్ని జూన్ 25 నుండి 30వ తేదీ వర కు అర్జీలు పెట్టుకో అవకాశం కల్పించడం జరిగింది. జులై 10 వరకు పొడిగించాలని సిపిఎం పార్టీ కమిటీ నందిగామ ఆర్ డి ఓకి విజ్ఞప్తి చేస్తూ అర్జీ ఇవ్వడం జ రిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్య లు చనుమోను సైదులు కే గోపాల్ సభ్యులు కర్రీ వెం కటేశ్వరరావు ఎస్ డి కాసిం శ్రీను తదితరులు పాల్గొ న్నారు

# సంస్కరణలతో వ్యవస్థలను గాడిలో పెడుతున్న జగన్



రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి: సంస్కరణలతో వ్యవస్థను గాడిలో పెట్టి, సుపరి పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డిదేనని, రాజకీయాలంటే ఓట్లు, సీట్లు కాదు ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చే నిర్మాణమని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశం కొండమోడు లోని వల్లెల గార్డెన్స్ లో జరిగింది. మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్లీనరీ సమావేశాలు అంటే ఆయా పార్టీల ఆలోచనలు, సిద్ధాంతాలు, చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమం గురించి చెప్పుకుంటారని అయితే ఇటీవల తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడులో ఒకరు తొడ కొట్టారని, ఇంకొకరు మీసం తిప్పుతున్నారని, మాకు అధికారమిస్తే జగనన్న అంతు చూస్తామంటున్నారని ఇదేం సంస్కృతి, ఇవే మహానాడు కార్యక్రమాలని విమర్శించారు. ఎల్లో మీడియా ఎన్ని జాకీలు పెట్టి పైకి లేపినా తెలుగుదేశం పార్టీ పీకిలేచే పరిస్థితి లేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సానుకూలమైన స్పందన తెలుగుదేశం పార్టీ నాయకులు చర్చల్లోనూ వస్తుందన్నారు. ఈ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శకంగా మన ఖాతాలో కూడా జమ చేసిందని ఇక మనం ఎన్ని మహానాడును పెట్టుకున్నా ఉపయోగం లేదని ఆ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారన్నారు. పార్టీకి అండగా ఉన్న వారిని, నమ్ముకున్న వారికి అవకాశాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. గత ఎన్నికల్లో ఒక్క అవకాశం అంటే ఓట్లు వేసి గెలిపించి అధికారమిచ్చారన్నారు. ఈసారి తిరిగి గెలిపిస్తేనే మనం రాజకీయంగా నిలదక్కుంటామన్నారు. ఈ సంక్షేమం, ఈ పారదర్శకత కొనసాగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్లీనరీ సమావేశాల నుండే ఎన్నికల యుద్ధభేరి మోగిస్తున్నామని.. బాబు గుర్తుపెట్టుకో ఒక్కడివే వచ్చిన, పప్పు లోకేష్ బాబుతో వచ్చినా, నీ దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ తో కలిసి వచ్చినా సరే కట్టకట్టి కృష్ణా నదిలో పడవేస్తామని లిఅంబటి రాంబాబు హెచ్చరించారులి . కార్యకర్తలారా ఈ ఉత్సాహం ఈ ఉత్తేజం పార్టీ కార్యక్రమాలలోను, ఎన్నికలలో చూపించాలని కోరారు. గత మూడు సంవత్సరాల్లో రూ. 1లక్ష 80 వేల కోట్ల లను పారదర్శకంగా ప్రజల ఖాతాలోనే నేరుగా జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత జన్మభూమి కమిటీలు వక్షపాతంతో వ్యవహరించి వివక్షతలు పాటించాయన్నారు. ఈ ప్రభుత్వ హయాములో జరుగుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా సైకిల్ గుర్తుకు ఓటు వేసినా, గ్లాస్ గుర్తుకు ఓటు వేసిన, ఇతర ఏ గుర్తుకు ఓటు వేసినా వివక్షత లేని ప్రభుత్వ ఫలాలు అందిస్తున్నామని లిగుండె మీద చేయి వేసుకొని ధైర్యంగా చెప్పుకునే హక్కు మన కార్యకర్తలకు ఉందన్నారు. లి రానున్న ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో ఏడు సీట్లు గెలిచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుక అందిస్తామని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షులు, ప్రభుత్వ విప్పు, మాచర్ల ఎమ్మెల్యే లిపిన్నెల్లి రామకృష్ణారెడ్డిలి మాట్లాడుతూ గురజాల మాజీ ఎమ్మెల్యే ఒక చెంచా అని, అతడి అర చెంచాలతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డిని, ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. యరపతినేని నీకు దమ్ముంటే, ధైర్యం ఉంటే, పల్నాడులో జన్మించి ఉంటే నువ్వు నేను తెలుసుకుందాం రమ్మని పిలుపునిచ్చారు. ఎప్పుడైనా సరే ..ఎక్కడైనా సరే అని సవాల్ విసిరారు. అనవసరంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ,ప్రభుత్వాన్ని విమర్శిస్తే తీవ్రంగా ఇబ్బంది పడతారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత కష్టమైనా సరే సంక్షేమాన్ని ముందుకు సాగిస్తున్నారని పేర్కొన్నారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరి శంకర్రావు, ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, జియావుద్దీన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ముందుగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి సత్తెనపల్లి మండలంలోని నందిగామ ఆటో రోడ్డు వద్ద నుంచి భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. క్రేన్ తో పార్టీ రంగులతో ఉన్న భారీ జెండా వేసి కార్యకర్తల అభిమానాన్ని చాటుకున్నారు. సుమారు ఆరువేల మంది వరకు ఈ కార్యక్రమానికి హాజరైనట్టు నాయకుల పేర్కొన్నారు. తీతీదే ప్రత్యేక ఆహ్వానితులు తాడిశెట్టి మురళి ,సత్తెనపల్లి మున్సిపల్ కౌన్సిల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి సాంబశివరావు, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ గీతా హసంతి, మండల కన్వీనర్ లు భవనం రాఘవరెడ్డి, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, పట్టణ కన్వీన షేక్ నాగూర్ మీరాన్ ,అచ్యుత శివ ప్రసాద్, ముప్పాళ్ళ నాయకులు ఎంజేఆర్ లింగారెడ్డి, సిరిగిరి గోపాలరావు, ఎంపీపీలు తేలుకుట్ల రాజేశ్వరి, నకరికల్లు ఎంపిపి మెచారపు అనురాధ, ముప్పాళ్ళ ఎంపిపి మారూరి పద్మ ,సత్తెనపల్లి ఎంపిపి యలవర్తి పార్టీ షేక్ జైబూన్ బి, జడ్పిటిసి సభ్యులు దొంతి రెడ్డి సునీత రెడ్డి, సంకటి నాగేశ్వరమ్మ, సిరిగిరి చంద్రకళ, జూనెబోయిన హరీష్, ఉమ్మడి జిల్లా రైతు సలహా మండలి సభ్యులకు కళ్ళం విజయభాస్కర్, బాసు లింగారెడ్డి, రెడ్డి మర్రి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

## సంతగుడిపాడు ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను త్వరలో నిర్మాణం చేపడతాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట. జూన్ 29.( ప్రజాపాలన ప్రతినిధి.) :సంతగుడిపాడు ఎస్సీ కమిటీ హాల్ ను త్వరలో నిర్మాణం చేపడతామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంతగుడిపాడు ఎస్సీలకు హామీ ఇచ్చారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో ఎస్సీ కమ్యునిటి హాల్ నిర్మాణం కొరకు గ్రామానికి చెందిన ఎస్సీలు బుధవారం ఉదయం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో ఎస్సీలకు ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న ఎస్సీ కమ్యునిటీ హాల్ నిర్మాణం త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన రోజు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎస్సీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. రానున్న రోజుల్లో మరింత మేలు చేసేందుకు సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## రవాణాశాఖ కమీషనర్ పి.రాజబాబుకు అభినందనలు తెలిపిన ఉద్యోగుల సంఘనేత యం.రాజుబాబు



విజయవాడ అ జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర రవాణాశాఖ కమీషనర్ బుధవారం పదవీబాధ్యతలు చేపట్టిన పల్లేటి రాజబాబుకు రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు యం రాజుబాబు అభినం దనలు తెలియజేశారు. ప్రస్తుతం యంఐజి ప్రత్యేకఅ ధికారిగా మరియు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మ రి యు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లి మి టెడ్ (ఏపియుఎఫ్ఐడిసి) యండిగా బాధ్యతలను ని ర్వహిస్తున్న పి.రాజబాబును రవాణాశాఖ కమీషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిం ది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విజయవాడ ఆర్టిసి బ స్టాండ్ ఆవరణంలోగల ఎన్టీఆర్ పరిపాలన భవనం లోని రవాణాశాఖ ప్రధాన కార్యాలయంలో పి. రాజ బాబు పదవీబాధ్యతలను స్వీకరించారు. కమీషనర్ పి రాజబాబును జోనల్ ఉద్యోగలు సంఘ అధ్యక్షులు యం రాజుబాబు మర్యాదపుర్వకంగాకలిసి అభినంద నలు తెలియజేశారు.

## ఉపాధి సహాయకురాలు సూర్యదేవర అనురాధ విధుల నుండి తొలగింపు

కంచికచర్ల జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి:మండలం లోని మున్నలురు గ్రామ పంచాయతీ లో ఉపాధి హా మీ పథకంలో క్షేత్ర సహాయకురాలి గా విధులు నిర్వ ర్తిస్తున్న శ్రీమతి సూర్యదేవర అనురాధ రాజకీయ ప క్షపాత దోరణితో కూలీలకు ఉపాధి కల్పించక పోవుట మరియు విధుల నిర్వహణ యందు అలసత్వం మ రియు నిర్లక్ష్యం వహిస్తునట్లు గ్రామస్థుల ఫిర్యాదు మే రకు విధుల నుండి తొలగిస్తూ పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, కృష్ణ వారు ఉత్తర్వు లు జారీచేసినారు.


## వేమా సురేష్ బాబు, వేమా రోజా రమణి పర్యవేక్షణలో డ్రైనేజీ కాంక్రీటు నిర్మాణ పనులు



కంచికచర్ల జూన్ 29ప్రజాపాలనప్రతినిధి:జుజ్జూరు రో డ్డులో భావన థియేటర్ సెంటర్ నుండి ఉస్తేల నరశిం హరరావు బిల్డింగ్ వరకు మండల ప్రజా పరిషత్ నిధు లతో పక్క డ్రైనేజీ నిర్మాణానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు శంకుస్థాపన చేసిన వి షయం తెలిసిందే, గ్రామ ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజా రమణి ప ర్యవేక్షణలో పక్కా డ్రైనేజీ కాంక్రీటు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వర్షాకాలాన్ని దృష్టిలో పె ట్టుకొని పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వేమా సురేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఎమ్మె ల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సహకారంతో కంచికచర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అందులో భాగంగా పక్క డ్రైనేజీ నిర్మాణానికి 12 లక్షల మండ ల ప్రజా పరిషత్ నిధులు మంజూరు చేయించనందు కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో మిగిలిన పనులను ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సర్పంచ్, ఎంపిటిసి లు, వార్డు సభ్యులు స్థా నిక నాయకుల సహకారంతో చేయడం జరుగుతుం దని తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం గ్రామంలో మంచినీటి ట్యాంకు లు ఏర్పాటు కు ఎమ్మె ల్యే ఎమ్మెల్సీ లు నిధులు మంజూరు చేయించడం జ రిగిందని తెలియజేశారు. గ్రామంలో ప్రాధాన్యత క్ర మంలో పక్క డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో చేప ట్టడం జరుగుతుందని పట్టణంలో పలు అభివృద్ధి ప నులకు నిధులు మంజూరు చేయించి,చేయుస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లకు పట్ట ణ ప్రజలు తరుపున పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజా రమణిప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మా జీ ఎంపిటిసి శేషం వాసు, గ్రంథి ఆదిత్య, దేవిరెడ్డి శ్రీని వాసరావు 324, ఆకుల రామారావు, సూదుల నా రా యణ మంగినేని వెంకట్రామయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మన ఆస్పత్రి... మనమే తీర్చిదిద్దుకోవాలి

### నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. జూన్ 29. (ప్రజాపాలన ప్రతినిధి ): నరసరావుపేట పట్టణంలోని ఏరియా ఆస్పత్రి అభివృద్ధి, సలహా సొసైటీ సమావేశం బుధవారం మధ్యాహ్నం చైర్మన్, ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏరియా ఆస్పత్రిలో సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నెల రోజుల్లో 200 పడకలకు అప్ గ్రేడ్ అయిన లింగంగుంట్ల ఆసుపత్రికి ప్రస్తుత ఏరియా ఆస్పత్రి తరలింపు జరుగుతుందని స్పష్టం చేశారు. కంపౌండ్ వాల్ నిర్మాణం, మార్చురి రూం నిర్మాణంతో పాటు ప్రస్తుతం 71 మంది సిబ్బంది ఉండగా రానున్న రోజుల్లో అది 150 మందికి చేరనున్నట్లు తెలిపారు, త్వరలోనే సిబ్బంది కేటాయింపు కూడా ఉంటుందన్నారు, జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడిషన్ తో పాటు, స్పెషల్ రూమ్స్ లో ఫీజులు వసూలు నిర్ణీత ధరలకే జరగాలని తీర్మానించామన్నారు, నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండేందుకు బాయో మెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత ఏరియా ఆస్పత్రి సి గ్రేడ్ నుంచి బి గ్రేడ్ కి అప్ గ్రేడిషన్ జరిగిందని. . ఏ గ్రేడ్ వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. ఇది మన హస్పటల్ అని దీన్ని మనమే తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఏరియా ఆస్పత్రిలో అవినీతిని నిర్మూలించామని.. పీపీ యూనిట్లో కూడా అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డెలివరీల సంఖ్య కూడా పెరగలన్నారు. ఎన్ని రూమ్స్ కాళీగా ఉన్నాయో తెలిపే వివరాల ఎప్పటికప్పుడు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.. సీఎస్ఆర్ కింద సీటీ స్కాన్ ఇవ్వడానికి పవర్ గ్రిడ్ వాళ్లు ముందుకు వచ్చారు.. త్వరలోనే మంచి ఐసీయూ కూడా సెట్ అప్ చేస్తామని అన్నారు.

## ప్రతి ఒక్కరూ దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి



పిట్టలవాని పాలెం (ప్రజాపాలన): ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని చందోలు ఎస్ఐ ఎస్.రాజశేఖర్ సూచించారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని రెడ్డిపాలెం సెంటర్ వద్ద వాహనాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు దిశ యాప్ డౌన్లోడ్ గురించి అవగాహన కల్పించి దిశ యాప్ ను డౌన్లోడ్ చేయించారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది, సచివాలయ మహిళ పోలీస్ ఉన్నారు.

## నగర అభివృద్ధికి రైల్వే శాఖ సహకరించాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

### నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ తో కలిసి రైల్వే డీఆర్ఎంతో భేటీ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : నగర అభివృద్ధికి రైల్వే శాఖ సహకరించాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి రైల్వే డీఆర్ఎం శివేంద్రమోహన్ తో ఆయన కార్యాలయంలో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నగరంలో రైల్వే శాఖతో ముడిపడి ఉన్న అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం పలు కీలక అంశాలపై నగర కమిషనర్ ప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. మధురానగర్ ఆర్.యు.బి. దగ్గర మసీదు, రామకృష్ణాపురం అండర్ బ్రిడ్జి వద్ద త్రాగునీరు పైపులైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు కోరారు. అయోధ్యనగర్ – న్యూ రాజరాజేశ్వరిపేట రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. బసవతారక నగర్ నుంచి గుణదల వరకు రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు తొలగించి వర్షపు నీరు పారేలా చూడాలన్నారు. అలాగే హనుమాన్ నగర్ రోడ్డులో ట్రాక్ వెంబడి 400 మీటర్ల సీసీ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు అనుమతులు ఇప్పించవలసిందిగా విన్నవించారు. దీంతో పాటు మధురానగర్ పప్పులమిల్లు వద్ద, గుణదల కార్మిల్ నగర్ దగ్గర, ఓల్డ్ ఆర్ఆర్ పేట–న్యూ ఆర్ఆర్ పేట కలుపు రైల్వే ట్రాకుల వద్ద ఉన్న లెవల్ క్రాస్ లు తొలగించి లిమిటెడ్ అండర్ సబ్ వేలను నిర్మించవలసిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే డీఆర్ఎం సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, సిటీ ప్లానర్ సత్తార్, ఎస్ఈ నరసింహమూర్తి, ఈఈలు నారాయణమూర్తి, వి.శ్రీనివాస్, చంద్రశేఖర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## వెంట్రప్రగడ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న పంట బోదెలోకి ఆర్టీసీ బస్సు బోల్తా



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 29: ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. విజయవాడ నుండి గుడివాడ వస్తున్న ఆర్టిసి బస్సు ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామం దాటిన తర్వాత వెంట్రప్రగడ గ్రామ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న పంట బోధిలోకి బోల్తా కొట్టింది. ప్రమాదంతో బస్సులోని ప్రయాణికులకు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంలో ప్రయాణికులు ఒకరిపై, ఒకరు పడడంతో పలువురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పెదపారుపూడి,ఉయ్యూరు రూరల్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108 వాహనం ద్వారా గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. వైద్య చికిత్సలు అందించిన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు.

## డ్రైనేజి మరమ్మత్తు పనులు చేయించిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి

### హర్షం వ్యక్తం చేసిన ప్రాంత ప్రజలు



పెనుగంచిప్రోలుజూన్29ప్రజాపాలనప్రతినిధి:గ్రామంలో పాత సినిమా హాల్ సెంటర్లోని డ్రైనేజి ప్లాస్టిక్ వ్య ర్థలతో నిండిపోయి, స్తంభించిపోయి వాటర్ మొత్తం విస్తృతంగా రోడ్ పైకి పొంగి పొరలడంతో విషయం తెలిసిన వెంటనే స్పందించిన మేజర్ గ్రామ సర్పంచ్ వే ల్పుల పద్మ కుమారి దగ్గరుండి తన సిబ్బంది చేత త్వరితగతిన డ్రైన్ ను తవ్వించి ఆ డ్రైన్ మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. సమస్య తెలిసిన వెం టనే త్వరితగతిన స్పందిస్తూ తనదైన శైలిలో గ్రామ సమస్యలను పట్టించుకోని ప్రజలకు ఇబ్బంది కలగ కుండా పరిష్కరించడాన్ని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# 10వ తేదీన నిర్వహించే తొలిఏకాదశి వేడుకలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

## పల్నాడు జిల్లా ఎస్ పి రవి శంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా బ్యూరో. జూన్ 29.(ప్రజాపాలన ప్రతినిధి) : వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినుకొండ కొండపై వేంచేసిన లిరామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో జులై 10వ తేదీన నిర్వహించే తొలి ఏకాదశి వేడుకలకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేస్తామని - పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు. .బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ తలతోటి. శివశంకర్ ఐఏఎస్ ,స్థానిక వినుకొండ శాసనసభ్యులు బొల్లా.బ్రహ్మ నాయుడు లి మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి తొలి ఏకాదశి తిరునాళ్ళకు సంబంధించి కొండపై జరుగుతున్న లిఏర్పాట్లను ఎస్పీ పరిశీలించి, పర్యవేక్షించినారు. ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను,కొండపై ఉన్న గుడి మరియు అఖండ జ్యోతి ఉన్న పరిసరాలలో రక్షణ వలయాలను పరిశీలించినారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్పీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లాలోని కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి తిరునాళ్ళకు, అమరావతి అమరలింగేశ్వర స్వామి తిరునాళ్ళకు మరియు మాచర్లలోని చెన్నకేశవస్వామి తిరునాళ్ళకు సంబంధించి ఏ విధంగా బందో బస్తు ఏర్పాట్లు చేస్తున్నామో అదే విధంగా ఈ రామలింగేశ్వర స్వామి వారి తిరునాళ్ళకు కూడా పటిష్ట బందోబస్తు కల్పిస్తామని తెలిపారు. రెండు సంవత్సరాలు తరువాత నిర్వహిస్తున్న ఈ వేడులకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున,మరి ముఖ్యంగా కొండపై జరిగే ఈ వేడుకలలో ఎక్కడ ఎటువంటి అనర్థాలు సంభవించకుండా తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ఏడాది అఖండ జ్యోతి ప్రతిష్ట ఉంటుంది కావున భక్తులు అఖండ జ్యోతిని దర్శించుకునేట ప్పుడు తొక్కిసలాటల జరిగి,వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో బారికేడ్లు,క్యూలైన్లు ఏర్పాటు చేయిస్తాము. రెవెన్యూ, పోలీస్ మరియు ఇతర శాఖల వారు సమిష్టిగా పనిచేసి ఈ తొలి ఏకాదశి తిరునాళ్ళ విజయవంతానికి కృషి చేస్తాము. భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీర్వచనాలు పొందాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను అని ఎస్పీ తెలిపారు.

## మొక్కుబడిగా అధికార పార్టీ ప్లీనరీ సమావేశం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 29: గుడివాడ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరించకుండా మొక్కుబడిగా అధికార పార్టీ ప్లీనరీ సమావేశం జరిగిందని జనసేన పార్టీ గుడివాడ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. గుడివాడ జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ మంగళవారం గుడివాడ పట్టణంలో తూతూ మంత్రంగా వైసిపి ప్లీనరీ సమావేశం నిర్వహించారని ఆయన అన్నారు. గుడివాడ నియోజకవర్గానికి ,ఇక్కడ ప్రజానీకానికి తామేం చేసామో చెప్పాల్సిన అధికార పార్టీ నేతలు రాజకీయ ప్రసంగాలకే ప్రాధాన్యతనివ్వడం హాస్యాస్పదమని శ్రీకాంత్ ఎద్దేవా చేశారు. అకారణంగా తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై అవకూచావాకులు పెరిగితే చూస్తూ ఊరికినే ప్రసక్తి లేదని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ అధ్యక్షుడు గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట జూన్ 29 ప్రజాపాలన ప్రతినిధి :ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు స్థానిక 24 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు .ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని కష్ట కాలంలో కూడా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని తెలిపారు స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు వెంటనే ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం చేపడుతుందని తెలిపారు. వెంటనే హౌసింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వాటిలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నియోజకవర్గ ప్లీనరీ సమావేశాన్ని జయప్రదంచేయాలి: తోట



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 29::ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోనే మొదటి సీటు ప్రకటించింది గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కి. ఆయన మీద ఉన్న అపారమైన నమ్మకమే అందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన దావా జి గూడెం ఎస్ వి ఆర్ కళ్యాణమండపం లో జరుగుతున్న వై ఎస్ ఆర్ సి పి గన్నవరం నియోజకవర్గ ప్లీనరీ సమావేశానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వైసీపీ లోకి వచ్చిన తరువాత నియోజకవర్గ స్థాయిలో జరుగనున్న సమావేశం కావడంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు. మరోసారి వంశీ గెలుపు కాయం అనేది ఈ సమావేశం నుండి పిలుపు ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ చరిత్రలో మూడు సార్లు వరుసగా గెలిచిన ఎమ్మెల్యే సుందరయ్య తర్వాత వంశీ అవుతారు అని చెప్పడంలో ఏవిధమైన అతిశయోక్తి లేదని అభిప్రాయపడ్డారు. అందువల్ల గన్నవరం, ఉం గుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలం ఏరియాల నుండి పార్టీ నాయకత్వం యావత్తు కదిలి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సమర్ధవంతమైన పాలన, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయని, అందరి నుండి మళ్లీ జగన్ అనే సానుకూలమైన స్పందన లభిస్తోందని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ నుంచి ఎవరు రంగంలోకి వచ్చిన వంశీ గెలుపు ని ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో జరుగుతున్న నియోజకవర్గ ప్లీనరీ సమావేశంలో నాలుగు మండలాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వంశీకి సీఎం బలం, వంశీ కి పార్టీ కార్యకర్తల బలం అని స్పష్టం చేశారు. పార్టీలో మనం అంతా ఒక్కటే.. కలిసి ఉన్నాం.. కలసి సాగుదాం.. అనే నినాదాన్ని ఈ సమావేశం ద్వారా అందరికీ అర్థమయ్యేలా చాటుతామని తోట తెలిపారు. నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

## చిత్రకారులకు కాపు వనితా క్లబ్ సన్మానం..



నరసాపురం, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో ఇటీవల నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శిక్షణ తరగతులలో విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పట్ల ప్రాథమిక అవగాహన కల్పించి సుమారు 45 రోజుల పాటు విద్యార్థులకు డ్రాయింగ్స్ గీయడం నేర్పించడంలో విశేష సేవలందించిన డ్రాయింగ్ మాస్టర్ తోట శ్రీనివాస్ సేవలను గుర్తించిన కాపు వనిత క్లబ్ సభ్యులు బుధవారం కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, వనితా క్లబ్ రీజినల్ చైర్మన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి డ్రాయింగ్ మాస్టర్లు తోట శ్రీనివాస్, డి. సత్యన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రములో కాపు వనితా క్లబ్ ప్రెసిడెంట్ వలవల సావిత్రి, వైస్ ప్రెసిడెంట్ లత, సభ్యురాలు పుష్ప, లైబ్రేరియన్ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సేవలను గుర్తించి తమకు సన్మానం చేసిన కాపు వనితా క్లబ్ సభ్యులకు సన్మాన గ్రహీతలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## నాగాయలంక ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసుకి జిల్లా ఎస్పీ జాషువా ప్రశంసలు



మచిలీపట్నం టౌన్ జూన్ 29 ప్రజా పాలన ప్రతినిధి: గత ఆదివారం అవనిగడ్డలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో అత్యధికంగా 361కేసులను డిస్పోజల్(రాజీలు) చేసిన నాగాయలంక స్టేషన్ ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు కు కృష్ణాజిల్లా ఎస్పీ పి జాషువా అభినందనలు తెలిపారు. మచిలీపట్నం బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు శ్రీనివాసు కు మెమెంటో అందచేసి ప్రశంసించారు. కేసులు పరిష్కారం దిశగా ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఎస్ఐ కుడిపూడి చూపిన చొరవను కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ముగ్గురు సీఐలు ఒక ఎస్ఐ ఈపురస్కారం అందుకున్నారు. ఆ ఒకే ఒక్క ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు కావడం గమనార్హం. కార్యక్రమంలో అవనిగడ్డ డీఎస్పీ మహబూబ్ బాషా, అవనిగడ్డ సీఐ జీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ నుంచి ప్రశంసలు అందుకున్న ఎస్ ఐ శ్రీనివాసు ను నాగాయలంక స్టేషన్ ఏఎస్ఐ లు బండారు కృష్ణమూర్తి, టీఆర్కే ప్రసాద్, సిబ్బంది ఈ సందర్భంగా అభినందించారు. సిబ్బంది సహకారంతోనే ఇన్ని కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కార దిశగా కృషి :సర్పంచ్ నిడమర్తి సౌజన్య



గన్నవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 29::గ్రామ డ్రైనేజీ సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తిన్నట్లు సర్పంచ్ నిడమర్తి సౌజన్య-నాగేశ్వరరావులు అన్నారు. బుధవారం స్థానిక కోనాయి చెరువు పక్కన ఉన్న తొండం గట్టు నుండి గూగుల గుంట వరకు డ్రైనేజీ పూడికతీత పనులను సర్పంచ్ సౌజన్య పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో డ్రైనేజీలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయని, దాని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందువలన డ్రైనేజీ ప్రక్షాళన చెప్పట్టినట్లు తెలిపారు. గ్రామ శివారు మర్లపాలెం నుండి మొదలైన తొండం గట్టు డ్రైన్ గ్రామంలోని చింతలపేట, ఎస్.టి కాలనీ డ్రైనేజీ నీటిని కలుపుకుని గోగులం గుంట మీదుగా వెళ్తుందని, ఈ డ్రైనేజీ పూడిపోవడంతో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎంతో కాలంగా పూడుకుపోయిన ఈ డ్రైనేజీ సమస్యపై దృష్టిపెట్టి పూడికతీత పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి అనుదినం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ తొండం గట్టు డ్రైను ఎంతో కాలంగా పూడుకుపోయి ఉందని పూర్తి స్థాయిలో పూడిక తీయిస్తున్నట్లు తెలిపారు. ఈ పూడిక తీత వలన వర్షాకాలం పల్లపు ప్రాంతాలలో నీరు నిలవకుండా పారుదల సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటి నుండి గ్రామంలో డ్రైనేజీ ఇబ్బందులు తొలిగిపోతాయని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్రతి సమస్య పై దృష్టి పెడుతున్నామని వీధి లైట్లు, రోడ్ల మరమ్మత్తులు, పారిశుధ్యం మెరుగుపరచడం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నక్కా రాజేంద్రవరప్రసాద్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల మీద దాడులను ఖండిస్తూ నిరసన ప్రద్శన




మచిలీపట్నం టౌన్ : జూన్ 29, ప్రజాపాలన : బుధవారం యువమోర్చా రాష్ట్రపదధికారి బాపట్ల పార్లమెంట్ ఇన్చార్జ్ నాగలింగం అయోధ్య రామ చంద్ర రావు రాము ఆధ్వర్యంలో మచిలీపట్నం స్థానిక కోనే సెంటర్లో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వేంకట్రామిరెడ్డి భూకబ్జాలను ప్రశ్నిస్తూ వుండగా విలేకరుల సమక్షంలో బిజె పి కార్యకర్తల మీద ఇనుపరాడ్లతో దాడి ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైసిపి ప్రభుత్వం భూకబ్జాలు భూ దందాలు ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా చేస్తుంటే ప్రశ్నించిన వ్యక్తులపై దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని ఈ ప్రభుత్వం నీ ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని కొని చేస్తున్నారని వక్తలు కొనియాడారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం వెంకట గజేంద్ర రావు జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు తోట రంగనాథ రావు జిల్లా నాయకులు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి చలమలశెట్టి రామకృష్ణ చింతా నాంచారయ్య వేములపల్లి వెంకట రమణ చలమలశెట్టి విట్టల్ సాయి సైకం భాస్కరరావు జూన పూడి రాంబాబు విన్నకోట సుబ్బారావు కప్పల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి.. ఆరుగురికి తీవ్ర గాయాలు



పల్నాడు జిల్లా చిలకలూరిపేట:29-జూన్(ప్రజ్ఞా పాలన ప్రతినిధి) చెన్నై - కోల్ కత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై చిలకలూరిపేట మండల పరిధిలో బుధవారం ప్రయాణికులతో వస్తున్న ఆటోను వెనుక నుంచి కారు వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి, కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స మృతి చెందారు.ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా మార్టూరు నుంచి ప్రయాణికుల ఆటో చిలకలూరిపేట వస్తోంది. రామచంద్రపురం సర్వీస్ రోడ్డు నుండి ఆటో జాతీయ రహదారి పైకి ఎక్కింది. ఈ క్రమంలో ఒంగోలు వైపు నుంచి చిలకలూరిపేట వైపు వస్తున్న కారు ఆటోను వెనకనుంచి ఢీకొంది. దీంతో ఆటో రోడ్డు పక్కన బోల్తా పడింది కారు కూడా పక్కకు దూసుకెళ్లింది. ఆటోలో ప్రయాణిస్తున్న బొప్పూడి గ్రామానికి చెందిన షేక్ ఖాసిం పీరా, మార్టూరుకు చెందిన ఆటో డ్రైవర్ కరీం భాష, నాగరాజు పల్లి గ్రామానికి చెందిన అత్తా కోడలు గల్లా సౌరమ్మ, గల్లా పేరమ్మ లు తీవ్రంగా గాయపడ్డారు. ఖాసిం పీరా మార్టూరు లోనే ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. విధులు ముగించుకుని గ్రామానికి వస్తున్నాడు. శౌరమ్మ, పేరమ్మలు కావూరులో ఓ వివాహ కార్యక్రమానికి వస్తున్నారు. నలుగురిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఖాసింపీరా, పేరమ్మలు చికిత్స పొందుతూ మృతి చెందారు కారులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సకు చేరారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీ



చిలకలూరిపేట:29-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) పట్టణం పసుమర్రు నందు జగనన్న కాలనీలోని ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, 15వ వార్డ్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16 వార్డ్ కౌన్సిలర్ షేక్ మస్తాన్ వలి, గోరంట్ల ఉమామహేశ్వరరావు, సచివాలయం సెక్రటరీ కల్లం శ్రీనివాస్ రెడ్డి విఆర్ఓ రాధాకృష్ణ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## యాప్ ద్వారా ఓటరు సేవలు



మచిలీపట్నం కలెక్టరేట్ : జూన్ 29, ప్రజాపాలన :నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటరు సేవలుఉచితంగా పొందవచ్చు-కలెక్టర్ జూలై 15 నుండి మీ సేవ / ఈ సేవ ద్వారా ఓటరు సేవలు నిలుపుదల కృష్ణాజిల్లాలో ఓటు నమోదు, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల వంటిసేవలు ఇక నుండి కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్వహించబడుతున్న నేషనల్ఓటర్స్ సర్వీస్ పోర్టల్ ( ఓటర్ సర్వీస్ పోర్టల్ ), ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ( వీహెచ్ఏ)లేదా బిఎల్ఓ ల ద్వారా గరుడ యాప్ వంటి సాంకేతిక విధానాల ద్వారా మరియుసంబంధిత ఓటరు నమోదు అధికారి ( ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ), తహసిల్దారు( అసిస్టెంట్ ఎలక్ట్రికల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్) కార్యాలయాల్లో ఉచితంగా పొందవచ్చునని జిల్లాకలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పి. రంజిత్ బాషా బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్లో మీసేవ, ఈసేవ ద్వారా లభిస్తున్న ఓటరు సేవలుఎంవోయు కాల పరిమితి ముగిసినందున జూలై 15 నుండి మీసేవ లేదా ఈ సేవ ద్వారాఓటరు సేవలు నిలుపుదల చేయడం జరుగుచున్నదని,ఓటర్లు ఈ విషయం గమనించాలని కలెక్టర్ తెలిపారు.


# వెంకీతో జత కట్టబోతున్న జాతిరత్నం..?

టాలీవుడ్ సూపర్ సీనియర్ హీరోల్లో ఒకరైన విక్టరీ వెంకటేష్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరించారు. గతేడాది 'నారప్ప' 'దృశ్యం 2' వంటి సినిమాలను ఓటీటీలో రిలీజ్ చేసిన వెంకీ.. ఇటీవల 'ఎఫ్ 3' చిత్రంతో థియేట్రికల్ సక్సెస్ అందుకున్నారు. అయితే సోలోగా దగ్గుబాటి హీరో తదుపరి సినిమా ఎంటనే దానిపై ఇంకా క్లారిటీ రావడం లేదు. వెంకటేష్ ప్రస్తుతం 'రానా నాయుడు' అనే వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. ఇందులో రానా దగ్గుబాటితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఇది వీరిద్దరికీ డిజిటల్ డెబ్యూ కావడం విశేషం. ఇప్పటికే షూటింగ్ కూడా కంప్లీట్ అయింది. ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ రూపొందిస్తున్న ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతోంది. అలానే బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటిస్తున్న 'కభీ ఈద్ కభీ దివాలీ'



అనే సినిమాలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. చాలా గ్యాప్ తర్వాత వెంకీ ఈ సినిమాతో హిందీ స్క్రీన్ మీద కనిపించబోతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. ఇక తెలుగులో వెంకీమామ నెక్ట్స్ మూవీ గురించి చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఎంతో మంది దర్శకుల పేర్లు వినిపించాయి కానీ.. అధికారికంగా ఏదీ ప్రకటించబడలేదు. ఇప్పుడు లేటెస్టుగా యువ దర్శకుడు అనుదీప్ కేవీ పేరు తెర పైకి వచ్చింది. 'పిట్టగోడ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన అనుదీప్.. 'జాతిరత్నాలు' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని క్రేజీ డైరెక్టర్ గా మారిపోయారు. ప్రస్తుతం తమిళ హీరో శివ కార్తికేయన్ హీరోగా 'ప్రిన్స్' అనే ద్విభాషా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే దర్శకుడు ఈ ప్రాజెక్ట్ తర్వాత స్టార్ హీరో వెంకటేష్ తో జతకట్టే అవకాశం ఉందని నివేదికలు వస్తున్నాయి. కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన జానర్లు.. అనేక రకాల కథలలో నటించారు వెంకటేష్. అయితే తనదైన శైలి కామెడీ అండ్ ఎంటర్టైన్మెంట్ చిత్రాలతోనే ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. 'ఎఫ్ 2' తర్వాత ఇటీవల 'ఎఫ్ 3' తో మరోసారి తన స్ట్రెంత్ ఇదని నిరూపించారు. ఇకపై అలాంటి సినిమాలపైనే ఎక్కువ దృష్టి పెట్టాలనుకుంటున్నాడట. ఈ నేపథ్యంలోనే జాతిరత్నాలు డైరెక్టర్ తో ఓ కామెడీ మూవీ చేయడానికి రెడీ అయ్యారని టాక్. ఇప్పటికే అనుదీప్ ఓ లైన్ చెప్పాడని.. చెప్పిన పది నిమిషాల్లోనే అది వెంకీ కి బాగా నచ్చిందని అంటున్నారు. ప్రస్తుతం 'ప్రిన్స్' పోస్ట్ ప్రొడక్షన్ తో బిజీగా ఉన్న దర్శకుడు.. వెంకటేష్ కోసం ఫుల్ స్క్రిప్ట్ ను సిద్ధం చేయనున్నారట. వెంకీతో జాతిరత్నం జత కట్టబోతున్న వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# చరణ్ అన్నా అంటూ పిలిచిన ఖిలాడీ కుమార్



పాన్ ఇండియా ట్రెండ్ అంతా మార్చేస్తోంది. ఉత్తరాదిన సౌత్ బ్లాక్ బస్టర్లను చూసాక ఇంతటి విజయానికి కారణం పాన్ ఇండియా ప్రచారం అని గ్రహించిన బాలీవుడ్ స్టార్లు ఇప్పుడు నెమ్మదిగా మారుతున్నారు. సౌత్ పై పెద్దగా దృష్టి సారిస్తున్నారు. తమ సినిమాల్ని ఇన్నాళ్లుగా కేవలం ఉత్తరాదికే పరిమితం చేయాలనుకోవడం ఎంతటి పొరపాటో బాలీవుడ్ అగ్ర హీరోలు గ్రహించారు. ఇప్పుడు ప్లాన్ ఛేంజ్ చేసి తమ సినిమాలకు దక్షిణాది టూటైర్ సిటీల్లోనూ ప్రచారం కోరుకుంటున్నారు. ఇటీవల బ్రహ్మాస్త్ర- శంషేరాకు రణబీర్ కపూర్ చేస్తున్న ప్రచారం ఈ తరహానే. ఇప్పుడు ఖిలాడీ అక్షయ్ కుమార్ కూడా ఇదే దారిని ఎంచుకుంటున్నాడు. తన సినిమాల్ని దక్షిణాదినా ఆడించాలని అతడికి వ్యూహం ఉంది. తెలుగు అగ్ర హీరోలతో తన సత్సంబంధాలను అతడు పునరుద్ధరించుకుంటున్నారు. అంతేకాదు.. ఇటీవల హిందీ సినిమాలకు తెలుగు అగ్ర హీరోలు ప్రచారం చేస్తుండడం కూడా కొత్త ట్రెండ్ గా మారింది. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్షయ్ కుమార్ తదుపరి చిత్రం 'రక్షా బంధన్' కు రామ్ చరణ్ ప్రచారం కూడా ఇదే కేటగిరీ అని భావిస్తున్నారు. రక్షాబంధన్ ట్రైలర్ ప్రచారం నేపథ్యంలో చరణ్ - అక్షయ్ నడుమ పరస్పర ప్రేమానుబంధాలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారాయి. అక్షయ్ సార్ అని చరణ్ పిలిచేస్తే అతడు మాత్రం చరణ్ అన్నా అని సంబోధించాడు. రక్షా బంధన్ కొత్త ట్రైలర్ ను షేర్ చేస్తూ "వాట్ ఎ ట్రైలర్ అక్షయ్ కుమార్ సార్! అన్నా చెల్లెళ్ల అందమైన పవిత్రమైన బంధాన్ని ట్రైలర్ లో అద్భుతంగా చిత్రీకరించారు. దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ సర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు" అని అన్నారు. అయితే దానికి రిప్లయ్ గా అక్షయ్ కుమార్ చరణ్ ని అన్నా అని పిలవడం ఆసక్తిని రేకెత్తించింది. "చాలా ధన్యవాదాలు రామ్ చరణ్ అన్నా .. మా పుట్టినరోజు అబ్బాయి ఆనంద్ ఎల్ రాయ్ లాగానే చరక్షాబంధన్ కథ హృదయాన్ని తాకేలా ఉంటుంది" అని అక్షయ్ కుమార్ రాశారు. బాలీవుడ్ లో సీనియర్ స్టార్ గా అక్షయ్ కి ఎంతో గౌరవం ఉంది. గొప్ప ఫాలోయింగ్ అతడి సొంతం. దాదాపు మెగాస్టార్ చిరంజీవితో పోటీపడుతూ అతడు 150 సినిమాలకు చేరువ అవుతున్నాడు. ఇప్పటికే 137 చితాల్లో నటించాడు. సెట్స్ పై రెండు మూడు చిత్రాలు ఉన్నాయి. అంత పెద్ద స్టార్ కి ఇంకా 25 సినిమాలు అయినా చేయని చరణ్ అన్న ఎలా అయ్యాడు? అన్నదే అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. బాలీవుడ్ వెటరన్ సూపర్ స్టార్ కు చరణ్ 'అన్న' అయ్యాడనేది మెగాభిమానులను ఒక రేంజులో ఎగ్జయిట్ చేస్తోంది. అయితే ఇరు భాషలకు చెందిన ఇరువురు అగ్ర కథానాయకుల మధ్య సాన్నిహిత్యం భవిష్యత్ సమీకరణాలను మార్చేసేందుకు ఆస్కారం లేకపోలేదు. అక్షయ్ - రామ్ చరణ్ కాంబినేషన్ లో భారీ పాన్ ఇండియా సినిమా వస్తే చూడాలని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. మరి ఆ దిశగా ప్రయత్నం జరుగుతుందేమో చూడాలి.

# క్రేజీ హీరో స్టన్నింగ్ మేకోవర్ అదిరింది

కరోనా తరువాత సమీకరణాలన్నీ మారిపోతున్నాయి. అన్ని రంగాల్లోనూ మార్పులు సంభవిస్తున్నాయి. సినీ రంగంలోనూ విప్లవాత్మక మార్పులు మొదలయ్యాయి. ప్రేక్షకుల అభిరుచిలోనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎంత పెద్ద స్టార్ నటించినా నచ్చిన విధంగా లేకపోతే వెంటనే రిజెక్ట్ చేస్తున్నారు. దీంతో స్టార్ హీరోలు సైతం ఆడియన్స్ ని మెప్పించడానికి ఏం చేయడానికైనా వెనుకాడటం లేదు. ప్రత్యేకంగా మేకోవర్ విషయంలో ఈ మధ్య మన హీరోలు ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగా కనిపిస్తోంది. తాజాగా యంగ్ అండ్ వెర్సటైల్ స్టార్ శర్వానంద్ తన మేకోవర్ విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని సినిమాల్లో బొద్దుగా మారిన శర్వానంద్ ప్రస్తుతం షాకింగ్ మేకోవర్ లోకి వచ్చేసి షాకిస్తున్నాడు. ఆ మధ్య జరిగిన నాగశౌర్య మూవీ 'లక్ష్య' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో శర్వానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన లుక్ పై కొన్ని కామెంట్ లు చేశారు. మేకోవర్ మార్చుకుని మంచి షేప్ లోకి వచ్చిన తరువాతే కొత్త చిత్రానికి సైన్ చేస్తానని వేదికగా సాక్షిగా మాటిచ్చారు. తను నటించిన 'ఆడవాళ్లు మీకు జోహార్లు' ఇటీవలే విడుదలై మిక్స్డ్ టాక్ ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం శర్వానంద్ నటించిన బైలింగ్వల్ మూవీ 'ఒకే ఒక జీవితం' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ తరువాతే తాను సరికొత్త మేకోవర్ లోకి వచ్చాక మాత్రమే కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తానని హీరో శర్వానంద్ ప్రకటించారు. అలా ప్రకటించినట్టుగానే షాకింగ్ మేకోవర్ లో ట్రాన్స్ ఫార్మ్ అయిపోయారు. తాజాగా బయటికి వచ్చిన శర్వా ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. బ్లూ కలర్ హ్యాండ్లూమ్ కుర్తా షర్ట్.. పైన శాలువా.. బ్లాక్ కలర్ గాగుల్స్.. స్టైలిష్ గడ్డంతో స్టన్నింగ్ మేకోవర్ లోకి ట్రాన్స్ఫార్మ్ అయిన శర్వా బరువు తగ్గి పూర్తి ఫిట్ గా కనిపిస్తున్నాడు. అతని లుక్ ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తూ




నెటిజన్స్ ని షాక్ కు గురిచేస్తోంది. ఇంతలో ఇంత మార్పా అంటూ చాలా మంది కామెంట్ లు చేస్తున్నారు. ఈ మేకోవర్ కోసం శర్వా కఠినమైన డైట్ ని ఫాలో అయ్యాడట. గంటల పాటు జిమ్ లో చమటోడ్చాడట. గత కొంత కాలంగా వరుస పరాజయాలతో సతమతమవుతున్న శర్వా ఈ సారి గట్టిగానే కొట్టాలని డిసైడ్ అయినట్టుగా తెలుస్తోంది. ఇందు కోసమే తన కొత్త సినిమా కోసం స్టన్నింగ్ మేకోవర్ లోకి మారినట్టుగా తెలుస్తోంది. శర్వానంద్ త్వరలో యంగ్ డైరెక్టర్ కృష్ణ చైతన్యతో ఓ సరికొత్త సినిమాని చేయబోతున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై ఈ మూవీ తెరకెక్కనుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్ని మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ఇదిలా వుంటే శర్వా సోషల్ మీడియా ఇన్ స్టాలో 1 మిలియన్ ప్లస్ ఫాలోవర్స్ ని సొంతం చేసుకోవడం విశేషం.

# "విక్రమ్" మళ్ళీ ముందు డేట్ కే స్ట్రీమింగ్..?




కమల్ హాసన్ హీరోగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి అలాగే ఫహద్ ఫాజిల్ లాంటి నటులు కీలక పాత్రల్లో సూర్య స్పెషల్ క్యామియో లో నటించిన లేటెస్ట్ చిత్రం "విక్రమ్" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు లోకేష్ కనగ్ రాజ్ తెరకెక్కించిన ఈ లేటెస్ట్ భారీ యాక్షన్ థ్రిల్లర్ అంచనాలకు మించి సెన్సేషనల్ హిట్ కాగా ఇంకా తమిళ నాట సాలిడ్ థియేట్రికల్ రన్ ని కొనసాగిస్తోంది. అయితే ఈ సినిమా ఓటిటి రిలీజ్ పట్ల గత కొన్ని రోజులు నుంచి కొన్ని వార్తలు వినిపిస్తూ వస్తున్నాయి. జూలై 8 నుంచి స్ట్రీమింగ్ లేదా అంతకు ముందే స్ట్రీమింగ్ అంటూ పలు వార్తలు వినిపించగా వీటిలో అయితే ఫైనల్ గా ముందు వినిపించిన డేట్ జూలై 8 నే డిస్నీ హాట్ స్టార్ లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కి రాబోతున్నట్టు తెలుస్తుంది. సినిమా రిలీజ్ అయ్యిన అన్ని భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కి రాబోతుందట. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందివ్వగా కమల్ మరియు ఆర్ మహేంద్రన్ లు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# మీనా భర్త హఠాన్మరణం

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన సీనియర్ హీరోయిన్ మీనా ఇంట విషాదం చోటు చేసుకుంది. మీనా భర్త విద్యా సాగర్ గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. మంగళవారం రాత్రి ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించి చెన్నైలోని ఎంజీఎం ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త సినీ వర్గాల వారికి మరియు ప్రేక్షకులకు కూడా షాకింగ్. చిన్న వయసులోనే మీనా భర్త మృతి చెందడంతో విచారకరం. ఈ ఏడాది జనవరిలో మీనా కుటుంబం మొత్తం కూడా కరోనా బారిన పడ్డ విషయం తెల్సిందే. ఆ సమయంలో కొన్ని రోజుల తర్వాత వారు అంతా కూడా కరోనా నుండి కోలుకున్నారు. కాని పోస్ట్ కోవిడ్ సమస్యలు విద్యాసాగర్ ను వదిలి పెట్టలేదు. కరోనా ముందు వరకు అంతా బాగానే ఉన్నా.. కరోనా వచ్చి వెళ్లిన తర్వాత విద్యాసాగర్ ఆరోగ్య పరిస్థితి క్లిష్టంగా మారింది. ఆయన శ్వాస సంబంధిత సమస్యలతో గత కొన్ని రోజులుగా బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. ఊపిరితిత్తులు సరిగా పని చేయక పోవడం తో పాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఆయనను కోవిడ్ తర్వాత వెంటాడుతూ వచ్చాయట. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉన్న విద్యాసాగర్ ను ఇటీవల ఆసుపత్రిలో జాయిన్ చేయడం.. ఆయన కోలుకుంటూ ఉన్నాడని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా ఆయన మృతి చెందడంతో మీనా కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నారు. ఊపిరితిత్తుల మార్పిడి ద్వారా విద్యాసాగర్ ను బతికించాలని వైద్యులు భావించారు. కాని డోనర్స్ లభించక పోవడంతో విద్యాసాగర్ కు కృతిమంగా చికిత్స అందిస్తూ వస్తున్నారు. డోనర్స్ దొరికే వరకు ఆయనను కాపాడుకోవాలని భావించినా కూడా సాధ్యం కాలేదట. మంగళవారం రాత్రి విద్యాసాగర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్లడం.. అక్కడ వైద్యులు ఆయనకు అత్యవసర సేవలు అందించినా కూడా ఫలితం లేకుండా పోయింది. పోస్ట్ కరోనా వల్ల గాన గంధర్వుడు ఎస్పీ



బాలసుబ్రమణ్యంతో పాటు ఎంతో మంది ప్రముఖులు మృతి చెందిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ జాబితాలో మీనా భర్త విద్యాసాగర్ కూడా చేరారు. ఆయన మరణ వార్త తమిళ మరియు తెలుగు సినిమా పరిశ్రమలో ఉన్న మీనా సన్నిహితులు.. స్నేహితులు అభిమానులకు షాకింగ్ గా మారింది. మీనా 1990 ల్లో టాలీవుడ్ లో సీనియర్ స్టార్ హీరోల అందరితో కూడా సినిమాల్లో నటించి మెప్పించింది. నటిగా సుదీర్ఘ కెరీర్ ను కొనసాగించిన మీనా కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండి ఆ తర్వాత 2009 సంవత్సరంలో విద్యా సాగర్ ను వివాహం చేసుకున్నారు. మీనా.. విద్యా సాగర్ దంపతులకు ఒక పాప ఉంది. ఆ పాప కూడా వెండి తెరపై తమిళ సినిమా ద్వారా సందడి చేసిన విషయం తెల్సిందే.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
MASTER KEY TV NEWS FOR EQUALITY
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com